సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 49 వెల : 4 శనివారం 01 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

## పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

**న్యూఢిల్లీ,జనవరి31:** సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి



ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్య్రం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ది చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం.

# దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్

## సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలి

### మీడియాతో ప్రధాని మోదీ ఆకాంక్ష



**న్యూఢిల్లీ,జనవరి31:**పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలు పల ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోదీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోదీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి.

### నూతన ఉస్మానియా ఆసుపత్రికి

## సీఎం శంకుస్థాపన

**26.3 ఎకరాల్లో రూ. 2400 కోట్లతో 14 అంతస్తులు నిర్మాణం**



**హైదరాబాద్,జనవరి31:** నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా (శుక్రవారం) ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు.

# ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,జనవరి31:** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్ప



టికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు.

### సిఎం రేవంత్ రెడ్డితో దేశ్‌పాండే

## ఫౌండేషన్ సభ్యుల భేటీ

**కస్తూర్బా పాఠశాలలను దత్తత తీసుకోవాలన్న సిఎం**



**హైదరాబాద్,జనవరి31:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని దేశ్ పాండే ఫౌండేషన్ సభ్యులు కలిసి తాము చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పు కోసం పని చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుకునే విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడానికి పనిచేస్తున్న సంస్థ.. అని రాష్ట్రంలో తమ కార్యక్రమాల విస్తరణకు ప్రభుత్వ సహకారం కోరారు.

# తాను కొడితే మామూలుగా ఉండదు

## నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు

**జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు**



**గజ్వేల్,జనవరి31:** తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలోబీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు.

### రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు

# తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి భవన్



**న్యూఢిల్లీ,జనవరి31:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా గాంధీ వ్యాఖ్యలపై ఇప్పటికే బీజేపీ నేతలు విరుచుకుపడుతుండగా.. తాజాగా సోనియా గాంధీ కామెంట్స్‌పై రాష్ట్రపతి కార్యా లయం స్పందించింది. సోనియా వ్యాఖ్యలకు ధీటుగా అదే రేంజ్‌లో సెటైరికల్‌గా రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్లో చేసిన ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమె వ్యాఖ్యలు పూర్తిగా ఖండించదగినవి. రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీది పూర్ టేస్ట్ అంటే పేలవమైన అభిరుచి అంటూ రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. సోనియా కామెంట్స్‌కు ఏకంగా రాష్ట్రపతి ఆఫీస్ రియాక్ట్ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రసంగం చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది.

# విద్యారంగంపై ప్రత్యేక దృష్టి

## మొగిలిగిద్ద పాఠశాల సభలో సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జనవరి31:**గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని యూనివర్శిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, బీఆర్ఎస్ హయాం లో యూనివర్శి టీలు పునరావాస కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యూనివర్శిటీల ప్రక్షాళన చేపట్టి, వీసీలను నియమించామని ఆయన గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలోని మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొగిలిగిద్దలో నూతనంగా నిర్మించనున్న పాఠశాల భవనానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యపై ఖర్చు చేయడం అంటే... భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడం అని చెప్పారు. విద్యాశాఖను తన దగ్గర పెట్టుకుని నిత్యం పర్యవేక్షిస్తు న్నానని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచలేదని, మేం అధికారంలోకి రాగానే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చార్జీలను పెంచామన్నారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు.

# చెల్లని వేయినోటు కెసిఆర్

## తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు

పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పు చేసి..దనిక రాష్ట్రమని అబద్దాలు
ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా..ఎవరేం చేశారో తేలుద్దాం
టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కెసిఆర్
మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సిఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి,జనవరి31:**ధనికరాష్ట్రంగాఉన్న తెలం గాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు



ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేదు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

## వారణాసిలోనూ గంగా హారతి తాతత్కాలికంగా నిలిపివేత



**వారణాసి,జనవరి31:** ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు భారీగా పోటెత్తుతున్నారు. కోట్లాదిగా తరలివస్తుం డటంతో నెలకొన్న రద్దీ దృష్ట్యా కొన్ని రోజుల పాటు ఘాట్‌ల వద్ద గంగా హారతి కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జనం రద్దీని దృష్టిలో ఉంచు కుని ఫిబ్రవరి 5 వరకు వారణాసిలోని దశాశ్వమేధ్, శీత్ల, అస్సీ మొదలైన ఘాట్‌లలో నిర్వహించే గంగా హారతిని నిలివేస్తున్నామని.. స్థానిక ప్రజలు అవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ విజ్ఞప్తి చేశారు. ఘాట్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన భక్తులు వారణాసికి పెద్ద సంఖ్యలో వస్తుండడంతో కొందరు ప్రయాణికులు వారణాసి, బనారస్ రైల్వే స్టేషన్‌లలో చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఎటువంటి ఘటనలు జరగకుండా భద్రతా బలగాలు నిరంతరం గస్తీ తిరుగుతున్నాయని తెలిపారు. మౌని అమావాస్య నుంచి కాశీలో భక్తుల రద్దీ పెరిగిందని.. వారి సంఖ్య తగ్గేవరకు ఇతరులు ఎవరూ వారణాసికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పోలీస్ క్రీడల్లో రాణించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీలు



**వరంగల్** : కరీంనగర్ జిల్లా కేంద్రం జరువుతున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు మధుసూదన్ అనంతయ్య, జితేందర్ రెడ్డి రాణించారు. ఈ క్రీడల్లో బ్యాడ్మింటన్ క్రీడలో 55 వయస్సు విభాగం డబుల్స్ లో జితేందర్ రెడ్డి – మధుసూదన్ జోడి బంగారు పతకాన్ని గెలుచుకోగా, బ్యాడ్మింటన్ 50 వయస్సు డబుల్స్ విభాగంలో జితేందర్ రెడ్డి – అనంతయ్య జోడి రజిత పతకాన్ని గెలుచుకోగా, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో ఏసీపీ లు మధుసూదన్ – అనంతయ్య జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకోగా, బ్యాడ్మింటన్ సింగిల్స్ లో జితేందర్ రెడ్డి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తో పాటు జట్టు మేనేజర్ నాగయ్య ఏసిపిలకు కు అభినందనలు తెలియజేశారు

# క్రీడలలో గెలుపోటములు సహజం

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్రికెట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం...**



**వరంగల్** : క్రీడలలో గెలుపోటములు సహజం అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయ పడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని విజేతలకు ట్రోఫీ లను షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించు కొని బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు కాంట్రాక్టర్లు, మీడియా, అధికారులు, సిబ్బందికి క్రికెట్, షటిల్, క్యారమ్స్, చెస్,క్యారమ్స్, టగ్ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్, బ్యాడ్మింటన్ క్రీడాంశాలలో పోటీ లు నిర్వహించడం జరిగిందని, క్రీడాకారులు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని చాటారని, ఇలాంటి క్రీడలు ఉద్యోగులు సిబ్బందికి మానసిక శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు.

# పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం

**వరంగల్** : వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్. ఐ లు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్



పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝూ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఓడిపోతామనే భయంతోనే.. భూమన "క్యాంపు" రాజకీయాలు

**-నగర కార్పొరేషన్ కార్పొరేటర్ ఆర్.సి మునికృష్ణ**



**తిరుపతి,జనవరి 31**

త్వరలో జరగనున్న నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓడిపోతాడనే భయంతోనే..వైసిపి కార్పొరేటర్ లను పాండిచ్చేరి తీసుకెళ్లి తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి క్యాంపు రాజకీయాలు చేస్తున్నాడని టిడిపి సీనియర్ నేత, నగర కార్పొరేషన్ కార్పొరేటర్ ఆర్.సి మునికృష్ణ ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నిన్నటి రోజున మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించి కూటమి నేతలు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని కావున తమ కార్పొరేటర్లను కాపాడుకోవడానికి ఎక్కడో ఉంచాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కరుణాకర్ రెడ్డి తిరుపతిలో చేసినన్ని అరాచకాలు భారతదేశంలో ఎక్కడా జరగలేదన్నారు. ఈయన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి చేసిన అరాచకాల కారణంగా ఎందరో అధికారులు బలైన విషయం తిరుపతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. కొడుకును డిప్యూటీ మేయర్ గా ఎలా గెలిపించుకున్నావో కూడా నగర ప్రజలు ఇంకా మరచిపోలేదన్నారు. గతంలో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో ఇతర ప్రాంతాల నుండి దొంగ ఓటర్లను తీసుకువచ్చి ఏ విధంగా గెలిచారో మీ మనస్సాక్షికే తెలుసన్నారు. టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో ఇతర పార్టీ అభ్యర్థులను ఎన్నిక జరుగుతున్న పోలింగ్ కేంద్రం వద్ద లేకుండా అక్రమంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి ఎలా గెలిచారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా అర్హత లేని వాళ్లను సైతం దొంగ వాటర్ కార్డులు సృష్టించి,వారి ద్వారా ఓట్లు వేయించుకున్న ఘనత నీదే భూమనా అంటూ ఛీత్కరించారు. అరాచకాల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఎక్కడిది అని ప్రశ్నించారు. మీరు తిరుపతి నగర ప్రజలకు నిజంగా మంచి చేసుంటే.. జరగబోయే డిప్యూటీ మేయర్ ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కోవాలి. అంతేకానీ పిరికివాడిలా కార్పొరేటర్ల ను ఎక్కడో దాచి పెట్టి ఎన్నిక సమయానికి తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. కౌన్సిల్ ఏర్పడినప్పటి నుంచి కార్పొరేటర్లను కానీ, మేయర్ ను కానీ ఏనాడైనా గౌరవించావా? ఉత్సవ విగ్రహాల వాళ్లను ఉంచి,పెత్తనం మొత్తం నువ్వు నీ కుమారుడే చలాయించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతోంది. . ఇప్పటివరకు నువ్వు చేసిన నీచ రాజకీయాలు చాలు. ప్రజలను ప్రశాంతంగా ఉంచడానికి రాజకీయాలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డికి ఆర్సి. మునికృష్ణ హితవు పలికారు. సమావేశంలో సుబ్బు యాదవ్, సుధాకర్ రెడ్డి,శ్రీధర్, జగన్నాథం నాగ ప్రతాప్, ముని తదితరులు పాల్గొన్నారు.

# మా స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి మీ అనుమతి దేనికి?

**-బాధితుడు యోగానంద్ సూటి ప్రశ్న**



**తిరుపతి,జనవరి 31**

పక్క రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగిన తమ స్థలంలో తాము ఇల్లు కట్టుకోవడానికి మీరు అనుమతి ఇచ్చేది ఏందని శ్రీకాళహస్తికి చెందిన యోగానంద్ అక్కడి అంతరాత్మ, ప్రజాశక్తి విలేకరులను సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తన తల్లి సంజీవమ్మ, సోదరుడు పూర్ణేష్ లతో కలిసి ఆయన మాట్లాడారు. శ్రీకాళహస్తి ఆలయ సన్నిధి వీధిలోని నాల్గవ గేట్ సమీపంలో తమకు సొంత ఇల్లు ఉందన్నారు. అది పాత బడి కూలిపోవడానికి సిద్ధంగా ఉండడంతో..దానిని కూల్చివేసి కొత్తగా గృహ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ విషయం తెలిసిన స్థానిక పత్రిక విలేకరులు తమ ఇంటికి వచ్చి 50,000 ఇస్తేనే నిర్మాణం చేయడానికి ఒప్పుకుంటామని, లేనిపక్షంలో ఇల్లు కట్టనీయమని గతవారంగా బ్లాక్ మెయిల్ చేశారన్నారు. ఆఖరికి నేను రోజు గురువారం డబ్బు ఇవ్వని పక్షంలో రేపు ఉదయం పేపర్ లో మీరు ఇల్లు అక్రమంగా నిర్మిస్తున్నారని వార్త రాస్తామని బెదిరించారని వాపోయారు. అన్నట్టుగానే ఈరోజు అంతరాత్మ, ప్రజా శక్తి పత్రికల్లో తాము అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టామని వార్త రాశారని మీడియాకు ఆ వార్త క్లిప్పింగ్ చూపించారు. తాము అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడితే మున్సిపాలిటీ అధికారులు చూస్తూ ఊరుకుంటారా అని ప్రశ్నించారు. తాము మున్సిపాలిటీ నిబంధనల మేరకే ఇంటి నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా వంద శాతం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఉన్నాయి కాబట్టే తమ జోలికి ఎవరూ రాలేదన్నారు. కావున స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి తమకు వారి నుంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని, అదేవిధంగా తమలాంటి ఇతర ప్రజలకు కూడా ఇలాంటి వారి వల్ల ఇబ్బంది లేకుండా వారి ఆగడాలను నిరోధించాలని యోగానంద్ విజ్ఞప్తి చేశారు.

## నందమూరి బాలకృష్ణ గారికి పద్మభూషణ్ వచ్చిన సందర్బంగా కరీంనగర్ లో అభిమానుల సంబరాలు



**కరీంనగర్, 31 జనవరి** : నటసింహ నందమూరి బాలకృష్ణ గారికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ఇవ్వడాన్ని స్వాగతిస్తు కరీంనగర్ లోని గీత భవన్ సెంటర్ దగ్గర గురువారం సాయంత్రం బాలకృష్ణ గారి కరీంనగర్ జిల్లా అభిమానులు సంబరాలు అంబరాన్ని అంటేల చేసారు అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి తెలిపారు. ఈమేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వి కామేశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఎస్ రాజేశం, కే.అశోక్ కుమార్ , కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టినట్లు తెలిపారు. నందమూరి బాలకృష్ణ గారికి పద్మభూషణ్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉంది అని ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు కామేశ్వర్ రెడ్డి మాట్లాడుతు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని నుండి యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, జిల్లా కార్యదర్శి శ్రీహరి, పట్టణ ఉపాధ్యక్షులు కనకరాజు, పూదరి శ్రీనివాస్, డ్యామ్ శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ఆగస్టిన్, కల్యాణ ఆగయ్య, విక్రమ్, బ్యాంక్ నవీన్, కృష్ణ కుంబాకర్, రజాక్ తో పాటు బాలకృష్ణ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మతసామరస్యానికి ప్రతీక పటాన్ చేరు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చేరు** : మినీ ఇండియా గా పేరొందిన పటాన్ చేరు నియోజకవర్గం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు పట్టణానికి చెందిన జిఎంఆర్ యువసేన నాయకుడు సోహెల్ బృందం ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గా వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్



ఆధ్వర్యంలో చదర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం దర్గాకు చదర్ ను సమర్పించారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, అఫ్జల్, పాండు, గూడెం విక్రం రెడ్డి, మాణిక్ రెడ్డి, మేరాజ్ ఖాన్, షకీల్, ఇమ్రాన్, మసూద్, సోహైల్, ఆదిల్, ఇర్ఫాన్, వసీం, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్**



**రామచంద్రాపురం** : నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కామారతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా జరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించుకోవాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా పరమత సహనాన్ని పెంపొందిస్తూ ఆలయాలు చర్చిలు మసీదులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి,. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆదర్శ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్యామ్ రావు, ఉమేష్, శ్రీనివాస్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతాల రక్షణలో విశిష్ట సేవలు - భారతీయ తీర రక్షణ దళం

**(01 ఫిబ్రవరి "భారత తీర రక్షణ దళ దినోత్సవం" సందర్భంగా)**

భారతం ఓ దివ్యమైన ద్వీపకల్పం. మూడు వైపుల సముద్ర జలాలు, నాలుగో వైపు హిమశీతల హిమాలయాల కట్టని గోడలతో భరతమాత సహజ సరిహద్దు కంచెలతో రక్షించబడుతోంది. భారతదేశ తొమ్మిది రాష్ట్రాల పరిధుల్లో 7516.60 కిమీ సముద్ర తీరం విస్తరించి ఉన్నది. సముద్ర ప్రాంతాల పరిరక్షణ చట్టాల అమలు, సముద్ర తీరప్రాంతాల రక్షణలతో పాటు స్మగ్లింగ్ చీకటి కార్యకలాపాలు, మానవ అక్రమ రవాణా, అక్రమ సముద్ర వేటలు, సముద్ర జలాల కాలుష్యాలను కట్టడి చేసే బాధ్యతలను ఒక నాడు ఇండియన్ నావీ చూసేది. 1977, 01 ఫిబ్రవరి నుంచి ఈ ప్రత్యేక విధులను మరింత మెరుగైన రీతిలో అంకితభావంతో నిర్వహించడానికి "భారత తీర రక్షణ దళం" లేదా "ఇండియన్ కోస్టల్ గార్డ్స్" అనబడే విలక్షణ దళాన్ని భారత ప్రభుత్వం చట్టం ద్వారా ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళాన్ని ఏర్పాటు చేసిన శుభ సందర్భంగా ప్రతి ఏట 01 ఫిబ్రవరిన "భారత తీర రక్షణ దళ దినోత్సవం (ఇండియన్ కోస్టల్ గార్డ్స్ డే)"ను పాటించుట ఆనవాయితీగా మారింది. అతి కొద్ది నావలు, గస్తీ చేసే పడవలతో 1977లో ప్రారంభమైన భారత తీర రక్షణ దళం నేడు అనేక రెట్లు విస్తరించి 20,000 మంది చురుకైన సిబ్బంది, 157 ఆధునిక నావలు లేదా వెసెల్స్, 62 ఏయిర్‌క్రాఫ్టులు, 5 ఎయిర్ స్టేషన్లు, 42 తీర ప్రాంతాల స్టేషన్లతో పాచు అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఉపకరణాలతో అత్యంత బలమైన నాన్-మిలిటరీ సంస్థగా తన ప్రత్యేకతలు నిలుపుకుంటున్నది.

**వారసత్వం, ప్రగతి పథంతో స్వర్ణ భారతం:**

ఇండియన్ కోస్టల్ గార్డ్స్ వ్యవస్థాపక దినంగా 01 ఫిబ్రవరిన నిర్వహించే భారత తీర రక్షణ దళ దినోత్సవం-2025 ఇతివృత్తంగా "స్వర్ణ భారతం - ఘన వారసత్వం, శీఘ్ర ప్రగతి" అనే అంశాన్ని తీసుకొని నిర్వహించడం జరుగుతున్నది. భారత తీర రక్షణ దళ దినోత్సవం వేదికగా సిబ్బంది ధైర్యసాహసాలను, అంకితభావాన్ని గుర్తిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాధారణ విధులతో పాటు అత్యవసర సమయాల్లో ప్రజలను కాపాడడం, తుఫానుల వేళ రక్షణ దళంగా నిలవడం భారత తీర రక్షణ దళానికి ఒక అదనపు బాధ్యతగా పేర్కొనబడింది. భారత రక్షణ మంత్రిత్వశాఖలో భాగమైన భారత తీర రక్షణ దళం నినాదంగా "వాయమ్ రక్షమహ్ (మేం రక్షిస్తాం)" అనే సూత్రాన్ని తీసుకుంది. న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా సేవలు అందిస్తున్న భారత తీర రక్షణ దళం సముద్ర జలాల్లో చమురు లీకేజీలను కూడా పసిగట్టి జలాలు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటుంది. సముద్ర జలాల గుండా స్మగ్లింగ్ కాకుండా కస్టమ్స్ అధికారులతో పాటు ఇతర సంబంధిత యంత్రాంగాలతో కలిసి అక్రమ రవాణాను అడ్డుకుంటున్నది. సముద్ర చేపలపై ఆధారపడే బడుగు బలహీన వర్గాలకు సహాయం చేస్తూ సముద్ర జలాల పరిరక్షణ చట్టాలను అమలు చేయుటలో భారత తీర రక్షణ దళం పేరు ప్రఖ్యాతులు పొందింది.

న్యూఢిల్లీలో నిర్వహించిన 2025 భారత గణతంత్ర పరేడ్‌లో తొలిసారి భారత తీర రక్షణ దళం కవాతులు చేస్తూ, తన సత్తాను దేశ ప్రజలకు పరిచయం చేయడం విశేషం. ఇదే ఊపుతో భారత తీర రక్షణ దళం తన విశిష్ట సేవలను కొనసాగిస్తూ భరతమాత రక్షణ యజ్ఞంలో మరింత చొరవ చూపాలని కోరుకుంటా ఆ ప్రత్యేక దళాలకు 48వ భారత తీర రక్షణ దళ దినోత్సవం-2025 శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినంగా వసంత పంచమి

**(02 ఫిబ్రవరి "వసంత పంచమి పర్వదినం" శుభ సందర్భంగా)**

పురాణాల వివరణ ప్రకారం సర్వతీ దేవి పుట్టిన రోజును "వసంత పంచమి" పండుగను ఘనంగా జరుపుకుంటున్నాం. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది మాఘ మాసంలో శుక్లపక్ష శుద్ధ పంచమి రోజున వసంత పంచమిని నిర్వహించడం ఆనవాయితీగా మారింది. సరస్వతీ మాతను కళా, జ్ఞానం, సంగీతాల దేవతగా పరిగణిస్తారు. ఆ మాత చేతిలో సంగీత వీణ, ఇంతో చేతిలో జ్ఞాన పుస్తకం, మూడవ చేతిలో మాల, నాలుగవ చేయి ఆశీర్వాదం ఇచ్చే భంగిమలో చూడముచ్చటగా, అద్వితీయ భావనను కలిగించే దివ్య రూపం గా ఉంటుంది. ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో 4వ అమృత స్నానం వసంత పంచమి నాడు వస్తున్నందున పెద్ద ఎత్తున భక్తులు త్రివేణి సంగమ క్షేత్రంలో పుణ్య స్నానాలు చేసి తరిస్తారు.

**వసంత పంచమి పుణ్య గడియలు:**

ఈ ఏడాది వసంత పంచమి తిథి 02 ఫిబ్రవరి ఆదివారం ఉదయం 9:14 నుంచి 03 ఫిబ్రవరి సోమవారం నాడు ఉదయం 6:52 గంటల వరకు ముగుస్తుంది. పంచాంగం ప్రకారం, ఉదయం తిథి పరిగణనలోకి తీసుకొనడం వల్ల ఫిబ్రవరి 02, 2025న ఈ పర్వదినం ఉదయం 07:09 నుండి 12:35 వరకు నిర్వహించుకోవడం జరుగుతుంది.

ప్రకృతి అందం, నూతన శక్తి ప్రసాదించే వేడుకగా వసంత పంచమిని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటాం. ఈ పర్వదిన గడియల్లో కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుంది. చదువుల తల్లి సరస్వతీ దేవి ఆలయాలతో పాటు విద్యాలయాల్లో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించడంతో పాటు మనసుకు ఏకాగ్రత, గృహంలో సానుకూల శక్తుల ప్రవాహం, అనంతమైన వైవాహిక జీవితం, కుటుంబ పురోగతి సిద్ధిస్తుందని మన నమ్మకం.

**పూజా విధానం - నియమ నిబంధనలు:**

ఇదే రోజు బాసరలా వ్యాసమహర్షి ఇసుకతో చేయబడిన సరస్వతీ దేవిని ప్రతిష్టించిన రోజుగా కూడా నమ్ముతారు. వసంత పంచమి రోజు ఉషోదయానికి పూర్వమే నిద్ర లేచి తలస్నానం చేసి, శుభ్రమైన తెలుపు లేదా పసుపు వర్ణపు వస్త్రాలు ధరించి, విగ్నేశ్వరుడిని పూజించి, అక్షర అధిదేవత అమ్మవారి మంత్రాలు పఠిస్తూ, సరస్వతీ అమ్మవారి ఫోటో లేదా విగ్రహానికి పసుపు రంగులో ఉండే పువ్వులు, అక్షింతలు, చందనం, ధూపం, దీపం, పసుపు రంగు మిఠాయిలను నైవేద్యాలుగా సమర్పిస్తారు. పురాణాల ప్రకారం, బ్రహ్మదేవుడి నోట్లోంచి సరస్వతీ మాత ఆవిర్భవించి, ఈ లోకానికి ఒక శబ్దాన్ని ఇచ్చిందని వర్ణించబడింది. ఆహ్లాదకరమైన వసంత రుతువు ప్రారంభంతో సానుకూల శక్తులు ప్రవహిస్తూ మేలును చేస్తాయని నమ్మకం. వసంత పంచమి పర్వదినం రోజు సాత్విక ఆహారం తీసుకోవడం, ఉపవాస దీక్షలు పాటించడం ఉత్తమం.

సరస్వతీ మాతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేయుట ద్వారా మన మన వృత్తిల్లో ఎదురయ్యే అడ్డంకులను తొలగించి జ్ఞానం, మధురమైన వాక్కును ప్రసాధించాలని కోరుకుందాం. వాక్శుద్ధి, విజ్ఞాన వివేకాలు, తెలివి, సృజనాత్మకత అందించే సరస్వతీ మాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుందాం.

ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజినీ వత్స ధీనామ విత్ర్యవతు
వసంత పంచమి పర్వదిన శుభాకాంక్షలు
డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పత్తి ధరను తగ్గించిన సీసీఐ.. నష్టపోతున్న రైతులు



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లాలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వాకం ఫలితంగా రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులకు మద్దతు ధర కల్పించి వారికి అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కార్పొరేట్ సంస్థలాగా వ్యవహరిస్తూ అన్నదాతలను నష్టాలకు గురిచేస్తుంది. అదిలాబాద్ జిల్లాలో వానాకాలం సీజన్‌లో రైతులు నాలుగు లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయగా 40 లక్షల క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చింది. అధికారులు జిల్లాలోని 9 మార్కెట్ యార్డులలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.కంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తి క్వింటాలుకు రూ.4521 మద్దతు ధర ప్రకటించింది. అక్టోబర్ చివరి వారంలో పంట కొనుగోలు ప్రారంభం కాగా డిసెంబర్ నెలాఖరు వరకు మద్దతు ధరతో పంట కొనుగోలు చేశారు. అయితే పంట నాణ్యత సరిగా రావడం లేదంటూ సీసీఐ అధికారులు రూ.100 తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. తాము నాణ్యమైన పంటను విక్రయానికి తీసుకువస్తున్నామని రైతులు చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో రైతులు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెటింగ్ శాఖ అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో పంటను సీసీఐకి విక్రయిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి పత్తికి మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# తిరుమలలో కలకలం.. శ్రీవారి దర్శన నకిలీ టికెట్లు పట్టివేత



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవంగా కొలువబడుతున్న తిరుమల వేంకటేశ్వర సన్నిధిలో జరుగుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. శుక్రవారం నకిలీ టికెట్లతోవచ్చిన భక్తులను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు.హైదరాబాద్‌కు చెందిన నళినికాంత్ సహ మరో ఇద్దరు భక్తులు వైకుంఠం క్యూలైన్లో దర్శనానికి రాగా వారి టికెట్ స్కాన్ కాకపోవడంతో సిబ్బంది వెనక్కి పంపారు. వారు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ ప్రారంభించారు. సతీష్ అనే దళారీ రూ. 10 లక్షల దాతల నకిలీ టికెట్లను ముగ్గురు భక్తులకు ఇచ్చి వారి వద్ద రూ. 2,100 వసూలు చేసి నకిలీ ఇచ్చినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. భక్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మూడు కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 51,349 మంది భక్తులు దర్శించుకోగా 14,082 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా చెల్లించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# ఉభయసభల ముందుకు ఆర్థిక సర్వే

**ఢిల్లీ :**కేంద్ర బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతోంది. శనివారం ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2025-26) బడ్జెట్‌ను సమర్పించనుంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు కేంద్ర ప్రభుత్వం తన విధి విధానాలను ముందస్తుగా తెలిపేందుకు ఆర్థిక సర్వే పార్లమెంట్‌కు సమర్పించనుంది.మరికాసేపట్లో ఉభయసభల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఆర్థిక సర్వేను సమర్పించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు లోక్‌సభలో, 2 గంటలకు రాజ్యసభలో ఆర్థిక సర్వేను ప్రవేశ పెట్టబోతున్నారు. పార్లమెంటులో ప్రవేశ పెట్టే ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఎకనమిక్ డివిజన్ సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పర్యవేక్షణలో ఈ ఆర్థిక సర్వే తయారు చేశారు.ఆర్థిక సర్వే అంటే..గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముం దుగానే అంచనా వేసి చెప్పేదే ఆర్థిక సర్వే. ఏటా దీని ఆధారంగానే కేంద్ర బడ్జెట్ రూప కల్పన ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించే ఈ సర్వే రానున్న రోజుల్లో దేశం ముందున్న సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలను ముందుగానే అంచనా వేసి పలు సూచనలను చేస్తుంది.దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కేవలం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియజేయడమే కాకుండా.. ప్రధాన రంగాలైన వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తి, మౌలిక సదుపాయాలు, ఎగుమతి దిగుమతులు, విదేశీ మారక నిల్వలు, నగదు చలామణి, ఉద్యోగాలు, ధరల పెరుగుదల వంటి అంశాలను కూడా వివరిస్తుంది. ప్రభుత్వ విధాన నిర్ణయాలు, వాటివల్ల కలుగుతున్న ఫలితాలను కూడా విశ్లేషిస్తుంది.బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. 1950-51 నుంచి యూనియన్ బడ్జెట్ తోపాటు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెట్టే వారు. అయితే, 1960వ దశకం నుంచి కేంద్ర బడ్జెట్ సమర్పించడానికి ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెడుతున్నారు.



# కుంభమేళా తొక్కిసలాట బాధితులకు పార్లమెంట్ సంతాపం



**ఢిల్లీ :**పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభం కాగానే ఇటీవలే యూపీలోని ప్రయా గ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటన మృతులకు సభ సంతాపం తెలిపింది. అంతేకాకుండా మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పి ంచారు. ఈనెల 29వ తేదీన మౌని అమావాస్య రోజు తెల్లవారుజామున మహాకుంభమేళాలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 30 మంది మరణించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా 40 మంది వరకూ గాయపడినట్లు వెల్లడించింది. ఇక, భారత మాజీ ప్రధాని, కన్నుమూసిన విషయం తెలిసిందే.

# జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఆందోళన.. కాంగ్రెస్ సభ్యులపై చర్యలు

**హైదరాబాద్:** మేయర్ తీరుకు నిరసనగా జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు నిరసనకు దిగారు. పాలకమండలి సమావేశం సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి.. బీఆర్ఎస్ కార్పొరేటర్లను సస్పెండ్ చేశారు. అనంతరం సభ నుంచి బలవంతంగా మార్షల్స్‌తో బయటికి పంపించారు. దీంతో ఆందోళనకు దిగిన కార్పొరేటర్లను అరెస్టు చేసిన పోలీసులు.. నగరంలోని వివిధ స్టేషన్లను తలరించారు. అయితే ప్రజా సమస్యలపై చర్చించుకునే అవకాశం కల్పించకపోగా, ఎలాంటి చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించారు.ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా వ్యవహరించిన అధికార పార్టీ తీరుకు నిరసనగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు బీఆర్ఎస్ కార్పొరేటర్లు శుక్రవారం నిరసన తెలిపారు. తమపై దాడి చేసిన కాంగ్రెస్ కార్పొరేటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ విధానాలను ఎండగడతామని ఈ సందర్భంగా కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, మందడి శ్రీనివాసరావు, విజయశాంతి, సతీష్ గౌడ్ స్పష్టం చేశారు. 01పాలకమండలి వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల గొంతునొక్కింది. గురువారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన 10వ సర్వసభ్య సమావేశంలో వారిని సభ ఘోరంగా అవమానించింది. జీహెచ్ఎంసీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెజార్టీ సభ్యులున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సస్పెండ్ చేసి.. మార్షల్స్‌తో బలవంతంగా



సభ నుంచి బయటకు పంపించేశారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా బడ్జెట్‌పై ఎలాంటి చర్చ జరగకుండానే ఆమోదిస్తున్నట్లు మేయర్ ప్రకటించి.. అన్ని పార్టీలను విస్మయానికి గురి చేశారు. ప్రజాస్వామ్య యుతంగా ప్రభుత్వ వైఖరిపై ప్రజాక్షేత్రంలో పోరాడుతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లను అణగదొక్కే విధంగా సభ వ్యవహరించిన తీరుపై గ్రేటర్ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేయర్ అధ్యక్షతన పాలక మండలి సమావేశం ఉదయం 10.35 గంటలకు ప్రారంభమైంది.
10.37 నిమిషాలకు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు సభ మౌనం పాటించి నివాళులర్పించింది. అనంతరం ఆర్థిక సంవత్సరం (2025-26)కు సంబంధించిన రూ.8440 కోట్ల బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టి అన్ని పార్టీల సభ్యులకు చర్చకు అవకాశం కల్పించాలి. అయితే మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాత్రం చర్చ జరగకుండానే బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, హైదరాబాద్ నగరానికి సరిపడా నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్లకార్డులతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన తెలిపారు. దీంతో తొలుత నలుగురు కార్పొరేటర్లను జీహెచ్ఎంసీ అవతల ఉన్న వ్యాన్‌లో ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హాల్‌లో మిగతా కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. పోడియం వద్దకు వెళ్లిన బీఆర్ఎస్ కార్పొరేటర్ల చేతిలో ఉన్న ప్లకార్డులను కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్లు లాక్కుని చించేశారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు మహిళా కార్పొరేటర్లు అని చూడకుండా నెట్టేశారు. ఇదే అదనుగా సభ జరగకుండా అడ్డుకున్నారన్న కారణంతో మేయర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం మార్షల్స్‌తో బీఆర్ఎస్ కార్పొరేటర్లను బయటకు తీసుకువెళ్లారు. కాగా, కౌన్సిల్ ప్రశ్నోత్తరాల సందర్భంగా అన్ని పార్టీల సభ్యులు సమస్యలపై ఏకరువు పెట్టారు. అధికార పార్టీ కార్పొరేటర్లే స్వయంగా ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయంటూ సభలో మేయర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు.
పారిశుధ్య నిర్వహణ ఏ మాత్రం బాగులేదని, కోచ్‌లు లేక క్రీడారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, వీధి దీపాలు లేక ప్రమాదాలు, దోపిడీలు పెరిగిపోయాయని, మురుగునీటి , నాలా సమస్యలతో ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నామని స్వయంగా డిప్యూటీ మేయర్ మొదలుకొని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, జగదీశ్వర్ గౌడ్ విమర్శించారు. కాగా, సర్వసభ్య సమావేశం సందర్భంగా జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని పోలీసులు తమ గుప్పిట్లోకి తీసుకున్నారు. అంతేకాకుండా మార్షల్స్ బీఆర్ఎస్ కార్పొరేటర్లను హాల్ నుంచి బయటకు తీసుకువెళ్లే సమయంలో అత్యుత్సాహం ప్రదర్శించారు. మహిళా కార్పొరేటర్లు అని చూడకుండా వారిని బయటకు లాక్కుని వచ్చి వ్యాన్‌లోకి ఎక్కించారు. ఈ సందర్భంగా కొందరు స్వల్ప గాయాలయ్యాయి.


# ఈ పండ్లను మీరు మార్కెట్‌లో చూశారా..? వీటితో ఎన్ని లాభాలు ఉంటాయో తెలిస్తే షాకవుతారు..!



**హైదరాబాద్:** మార్కెట్ లో మనకు అనేక రకాల వెరైటీ పండ్లు ఈ మధ్య కాలంలో ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. చాలా మంది ఈ పండ్లను కొని తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఇక అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ కూడా ఒకటి. చెప్పినట్లుగానే నక్షత్రం ఆకారంలో ఈ పండు ఎంతో ఆకర్షణీయంగా పసుపు రంగులో కనిపిస్తుంది. దీని తియ్యదనం కారణంగా ఈ పండును చాలా మంది తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. అయితే స్టార్ ఫ్రూట్ ఆరోగ్య పరంగా మనకు అనేక లాభాలను అందిస్తుంది. స్టార్ ఫ్రూట్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. మన శరీరంలోని అనేక అవయవాలకు రక్షణ ఇవ్వడంలో ఈ పండ్లు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను సైతం పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.రోగ నిరోధక శక్తికి..స్టార్ ఫ్రూట్ ను 100 గ్రాములు మేర తింటే మనకు సుమారుగా 31 క్యాలరీలు మాత్రమే లభిస్తాయి. తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో తినే ఆహారం శాతం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గవచ్చు. ఈ పండ్లను 100 గ్రాముల మేర తింటే సుమారుగా 2.8 గ్రాముల మేర ఫైబర్ పొందవచ్చు. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. అలాగే ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని సైతం ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా ఉంటుంది.మెదడు యాక్టివ్‌గా మారుతుంది..స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా అధిక మొత్తంలోనే ఉంటుంది. ఇది కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతోపాటు కళ్లను సంరక్షిస్తుంది. కంటి చూపు మెరుగు పడేందుకు సహాయం చేస్తుంది. స్టార్ ఫ్రూట్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో మెదడు ఉత్తేజంగా మారుతుంది. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది .మెటబాలిజం పెరుగుతుంది..స్టార్ ఫ్రూట్‌లో ఉండే విటమిన్ బి6 మన శరీర మెటబాలిజంను సైతం పెంచుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. అలాగే గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. స్టార్ ఫ్రూట్‌లో మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది నిద్రను ప్రోత్సహిస్తుంది. రాత్రి పూట ఈ పండ్లను తింటే నిద్ర చక్కగా పడుతుంది. అలాగే కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. కాలి పిక్కలు పట్టుకోవడం అనే సమస్య ఉన్నవారు లభిస్తుంది.

# అమెరికాలో భారతీయ విద్యార్థులకు ఎంత కష్టం

**అమెరికా :**అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అక్కడున్న భారతీయ విద్యార్థులకు కొత్త కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే.అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అక్కడున్న భారతీయ విద్యార్థులకు కొత్త కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. ఇప్పటికే అక్కడ చదువు పూర్తి చేసి, వీసా గడువు ముగిసినా తిరిగివెళ్లని భారతీయులు 7,000 మంది ఉన్నారని చెబుతున్నారు. అమెరికాలో మారుమూల గ్రామంలో ఉన్నా.. వారిని వెతికి ఇండియా పంపించేయాలని ప్రయతిస్తున్నారు!
మరోపక్క ప్రధానంగా పార్ట్ టైమ్ జాబ్స్ పై ట్రంప్ కొట్టిన దెబ్బ అంతా ఇంతా కాదనే చెప్పాలి. వాస్తవానికి పార్ట్ టైమ్ జాబ్స్ విషయంలో ట్రంప్ వచ్చిన తర్వాత కొత్తగా పెట్టిన రూల్స్ లేవు కానీ.. ఉన్న రూల్స్ ని స్ట్రిక్ట్ గా అమలు చేస్తూ, వాటికి శిక్షలు కూడా దారుణంగా ప్లాన్ చేశారు! అంటే... గత ప్రభుత్వంలో ఉన్న లిబర్టీ ఇప్పుడు లేదన్నమాట!పైగా రూల్స్ అతిక్రమిస్తే దేశ భహిష్కరణ అనే మాట ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇంతకాలం కష్టపడి చదువుకుంటూ.. ఇంట్లో వారికి భారం కాకుండా పార్ట్ టైమ్ జాబ్స్ చేసుకుంటున్నవారికి.. ఒక్కసారిగా క్యాంపస్ వెలుపల పార్ట్ టైమ్ జాబ్స్ చేస్తున్నట్లు కనిపిస్తే ఇండియా పంపించేస్తారనే నిబంధనలు వారిని ముప్పుతిప్పలు పెట్టేస్తున్నాయని అంటున్నారు.వాస్తవానికి ఎఫ్-1 వీసాలపై అమెరికాలో చదువుకోవడానికి వచ్చిన భారతీయ విద్యార్థులు చాలా మంది కచ్చితంగా పార్ట్ టైమ్ జాబ్ చేసుకోవాలని.. ఖర్చులకు ఇంట్లోవారికి భారం కాకూడదని.. కన్నవారిని ఇబ్బంది పెట్టకూడదనే ఆలోచనే ఉంటుందని అంటారు. ప్రధానంగా మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన



విద్యార్థులు అలానే ఆలోచిస్తారని అంటారు.
అయితే... నిబంధనల ప్రకారం అమెరికాలో చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులు రెగ్యులర్ రోజుల్లో వారానికి 20 గంటల చొప్పున ఆన్ క్యాంపస్ జాబ్ పేరిట పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసుకోవచ్చు. ఇక సెమిస్టర్లు, వేసవి సెలవుల సమయంలో అయితే వారానికి 40 గంటల వరకూ పనిచేసుకోవచ్చు. ఈ మేరకు నిబంధనలు అనుమతిస్తాయి.ప్రాక్టికల్ గా ఆలోచిస్తే ఆన్ క్యాంపస్ జాబ్స్ అందరికీ దొరకవు.. పైగా అక్కడొచ్చే ఆదాయం ఏమూలకూ రాదు! ఈ నేపథ్యంలోనే మన విద్యార్థులు ఎక్కువగా క్యాంపస్ బయట.. సూపర్ మార్కెట్లు, హొటళ్లు, పెట్రోల్ బంకులు మొదలైన చోట్ల ఉద్యోగాలు చేస్తున్నారు. ఇలా పనిచేసే స్థానికులకు గంటకు 20 - 30 డాలర్లు ఇవాల్సి ఉండగా.. మనవాళ్లు మాత్రం గంటకు 10 డాలర్లకే పని చేస్తుంటారు!దీంతో... చాలా మంది యజమానులు భారతీయ విద్యార్థులకే అవకాశాలు ఇస్తుంటారు. దీనివల్ల అక్కడ మెయింట్ నెన్స్ వెళ్లిపోవడంతోపటు ఫీజులు కూడా చెల్లిస్తూ ఊర్లో ఉన్న పేరెంట్స్ కి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారు. అయితే... ట్రంప్ వచ్చిన తర్వాత నిబంధనలు అతిక్రమిస్తే రిటన్ ఫ్లైట్ అని బెదిరిస్తున్నారు.. చేసి చూపిస్తున్నారు.
ఇది భారతీయ విద్యార్థులకు అతిపెద్ద సమస్యగా మారిందని అంటున్నారు. జాబ్ లేకుండా గడవని స్థితి.. జాబ్ చేస్తే మొదటికే మోసం వచ్చే పరిస్థితి. దీంతో... తప్పని పక్షంలో తల్లితండ్రులకు ఫోన్స్ వస్తున్నాయని అంటున్నారు. అక్కడ మెయింట్ నెన్స్ కోసం భారత్ లోని తల్లితండ్రులకు కాల్ చేసి, డబ్బులు అడుగుతున్నారని అంటున్నారు.వాస్తవానికి ప్రాంతాలను బట్టి అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల నెలవారీ భోజనం, ఇంటి అద్దె, మొదలైన అవసరాల నిమిత్తం నెలకు సుమారు 50 నుంచి 80 వేళ రూపాయలు అవుతుందని చెబుతారు. ఇప్పుడు అంత సొమ్ము ఇంటి నుంచి పంపించడం అంటే అన్ని కుటుంబాలకూ సాధ్యమయ్యే పనికాదనే చెప్పాలి.మరోపక్క చాలా మంది తల్లితండ్రులు వారికున్న కొద్ది పాటి పొలాలు, భూములు బ్యాంక్ లో షూరిటీ పెట్టి పిల్లలను అమెరికాకు పంపించారు. ఇంతకాలం వారంతా అక్కడ పార్ట్ టైమ్ జాబ్ చేసుకుంటూ దేశంలోని ఆ అప్పులు కొంచెం కొంచే రెగ్యులర్ గా తీరుస్తూ వస్తున్నారు. ఇప్పుడు అది ఆగిపోయింది! దీంతో.. ఆ భూమి పరిస్థితి తల్లితండ్రులకు ఆందోళన కలిగిస్తోంది.ఇలాంటి గాథలు ఇప్పుడు అమెరికాలో తమ పిల్లలను చదివిస్తున్న చాలా మంది తల్లితండ్రుల నుంచి వినిపిస్తున్నాయని అంటున్నారు. ఈ విషయంలో ట్రంప్ కు మో డీకి ఉన్న స్నేహం మేరకు ఏమైనా లిబర్టీ దొరుకుతుందా, ట్ర ంప్ కాస్త లిబరల్ గా వెళ్లిపోతారా..అవుతూనే ఉంటాయా చూడాలి.

# తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**ఆంధ్రప్రదేశ్:** తెలుగు రాష్ట్రాల్లో చలికాలం అయిపోయి ఎండాకాలం ప్రారంభమయినట్టే కనిపిస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించనున్నాడు. దక్షిణాది రాష్ట్రాలపై ఉన్న ద్రోణి ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎండ ఎక్కువగా ఉంటుంది.రెండు తెలుగు రాష్ట్రాలపై తేలికపాటి మేఘాలు



వస్తూ పోతూనప్పటికీ వేడి ఎక్కువగానే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. బంగాళాఖాతంలో గాలి వేగం గంటకు 15 కిలోమీటర్లు మాత్రమే ఉంది. అందువల్ల ఏపీలో గాలి వేగం గంటకు 11 కిలోమీటర్లుగా ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలో గంటకు 7 కిలోమీటర్లుగా ఉంటుంది. తెలంగాణలో నేడు 32 డిగ్రీల సెల్సియస్ ఉంటే, ఏపీలో 33 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది.కాబట్టి ఎండలో ప్రయాణించేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# క్లాస్ రూంలో విద్యార్థితో మహిళా ప్రొఫెసర్ పెళ్లి.. స్కిట్ కోసమేనా?

**కోల్‌కతా :** ఈ కాలేజ్ అబ్దుల్ కలాం అజాద్ వర్సిటీ పరిధిలోకి వస్తుంది. కాలేజీలో సైకాలజీ ప్రొఫెసర్ గా పని చేసే పాయల్ బెనర్జీ.. తన విద్యార్థిని పెళ్లి చేసుకున్నట్లుగా ఈ వీడియోలో ఉంది. పెళ్లి కుమారుడు మొదటి సంవత్సరం చదివే విద్యార్థిగా చెబుతున్నారు.ఒక వీడియో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఫస్ట్ ఇయర్ విద్యార్థితో ఒక మహిళా ప్రొఫెసర్ పెళ్లి జరగటం.. అది కూడా క్లాస్ రూంలో కావటం పెద్ద రచ్చగా మారింది. దీనికి సంబంధించిన వీడియో వెలుగు చూసింది. ఈ వీడియోను చూసిన వారు ఎవరైనా.. వారిద్దరి మధ్య నిజంగానే పెళ్లి జరిగిందన్నట్లుగా క్రతువు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా ఎలా అయితే పెళ్లి చేసుకుంటారో అలానే అన్ని కార్యక్రమాల్ని నిర్వహించిన వైనం వీడియోలో కనిపిస్తోంది. గుర శిష్యుల మధ్య ఉండే పవిత్ర బంధానికి భిన్నంగా ఈ వీడియో ఉండటంతో విమర్శలు వెల్లువెత్తాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతాకు 150 కిలోమీటర్ల దూరంలోని నదియాలో ఉండే హరిన్ ఘటా టెక్నాలజీ కాలేజీలో ఈ ఘటన జరిగింది.ఈ కాలేజ్ అబ్దుల్ కలాం అజాద్ వర్సిటీ పరిధిలోకి వస్తుంది. కాలేజీలో సైకాలజీ ప్రొఫెసర్ గా పని చేసే పాయల్ బెనర్జీ.. తన విద్యార్థిని పెళ్లి చేసుకున్నట్లుగా ఈ వీడియోలో ఉంది. పెళ్లి కుమారుడు



మొదటి సంవత్సరం చదివే విద్యార్థిగా చెబుతున్నారు. గ్రీన్ కలర్ కుర్తా వేసుకున్న ఇతను.. సదరు మహిళా ప్రొఫెసర్ నుదిటి మీద సిందూరం దిద్దటంతో పాటు.. అగ్ని చుట్టూ ఏడు అడుగులు తిరగటానికి బదులుగా.. క్యాండిల్ చుట్టూ తిరగటం.. పెళ్లి చేసుకున్న మహిళా ప్రొఫెసర్.. పెళ్లి దుస్తుల్ని ధరించి.. చేతులకు నిండుగా గోరింటాకు పెట్టుకొని..మెడలో పూల దండ వేసుకొని అచ్చం పెళ్లి కుమార్తె మాదిరి సిద్ధమయ్యారు. హల్దీ వేడుకల్ని సైతం విద్యార్థుల సమక్షంలో క్లాస్ రూంలోనే భారీగాజరిపినట్లుగా వీడియోలో ఉంది.దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావటం ఒక ఎత్తు అయితే.. ఈ పెళ్లి మొత్తం ఒక ఈవెంట్ గా.. ఇదో కల్చరల్ ప్రోగ్రాం మాదిరి చెప్పటం గమనార్హం. దీంతో అప్రమత్తమైన వర్సిటీ అధికారులు ఈ అంశంపై అంతర్గత విచారణను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాయల్ స్పందిస్తూ.. అది నిజమైన పెళ్లి కాదని.. సరదా కోసం చేసిన ప్రయత్నంగా చెబుతున్నారు. విద్యార్థులు తనను రిక్వెస్టు చేయటంతో తాను అంగీకరించారని.. తన ఇమేజ్ ను డ్యామేజ్ చేసే క్రమంలో ఈ వీడియోను బయట పెట్టారని.. ఆ పని చేసిన వారిని తాను గుర్తించానని.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లుగా చెప్పారు. వీడియోలో ఉన్న విద్యార్థి మాత్రం స్పందించలేదు.సైకలాజికల్ డ్రామాలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తప్పుడు పద్ధతుల్లో ప్రచారం చేసేందుకు వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లుగా పేర్కొన్నారు. అయితే.. ఆమె వివరణకు వర్సిటీ అధికారులు ఏకీభవించలేదని తెలుస్తోంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ కోసం ముగ్గురితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేశారని చెబుతున్నారు. నివేదిక వచ్చే వరకు మహిళా ప్రొఫెసర్ ను సెలవు మీద పంపుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం మీద విద్యార్థులు ఎవరూ స్పందించటం లేదు.

# ఏపీ ఎయిర్ పోర్టులకు పూర్వవైభవం తాజా ర్యాంకుల వివరాలివే!



**విశాఖపట్నం:** విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం 2,75,694 మంది ప్రయాణికులను నిర్వహించడంతో 25.7 శాత పెరుగుదలను సూచిస్తూ.. 26వ ర్యాంక్ ను పొందింది. ఆంధ్రప్రదేశ్ లోని విమానాశ్రయాల్లో ప్రయాణికుల రద్దీ తిరిగి ఊపందుకుంటోంది! ప్రధానంగా వైసీపీ పాలనలో ఇవి కాస్త వైభవం కోల్పోయినట్లు చెబుతుండగా.. గడిచిన ఆరు నెలలుగా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని అంటున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ, విశాఖ విమానాశ్రయాలతో పాటు తిరుపతి, రాజమండ్రి విమానాశ్రయాలకూ పూర్వ వైభవం వస్తోందని తెలుస్తోంది.అవును... ఏపీలోని ఎయిర్ పోర్టులకు పూర్వవైభవం వస్తోందని అంటున్నారు. గత ఐదేళ్ల విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం వైభవం కోల్పోగా.. మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వత తిరిగి మిలియన్ మార్క్ ను అందుకుందని చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ - డిసెంబర్ చివరకు 9,99,555 మంది ప్రయాణికులు ఇక్కడ నుంచి రాకపోకలు సాగించారు!2024 డిసెంబర్ లోనే విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో 1,40,625 మంది ప్రయాణికులు రాకపోకలు సాగించినట్లు చెబుతున్నారు. 2023లో అదే సమయంలో పోలిస్తే ఇది 47% పెరుగుదల అని అంటున్నారు. ఈ నేపథ్యంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానాశ్రయంగా అవతరించిన విజయివాడ ఎయిర్ పోర్టు 35వ ర్యాంక్ పొందింది.ఇదే సమయంలో... విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం 2,75,694 మంది ప్రయాణికులను నిర్వహించడంతో 25.7 శాత పెరుగుదలను సూచిస్తూ.. 26వ ర్యాంక్ ను పొందింది. ఆంధ్రప్రదేశ్ కి ఆర్థిక రాజధానిగా చెప్పే వైజాగ్ కు ఉన్న అన్ని రకాల అవకాశాలు, సదుపాయలా మేర ఏపీలో అన్ని విమానాశ్రయాలకంటే మెరుగైన స్థితిలో నిలిచింది.ఇక రాజమండ్రి, తిరుపతి దేశీయ విమానాశ్రయాల విషయానికొస్తే గతేడాది డిసెంబర్ లో ఈ ఎయిర్ పోర్టులలోనూ రద్దీ పెరిగింది. ఈ సమయంలో 2024 డిసెంబర్ లో 51,332 మంది ప్రయాణికులకు విమాన సర్వీసులను అందించిన రాజమండ్రి 53వ ర్యాంక్ పొందగా.. 1,02,739 ప్రయాణికులతో తిరుపతి విమానాశ్రయం 45వ ర్యాంకును పొందింది.కాగా... ప్యాసింజర్, కార్గో హ్యాండ్లింగ్ లో పనితీరు ఆధారంగా రాష్ట్రంలోని విమానాశ్రయాలు ర్యాంక్ చేయబడ్డాయి. ఈ సమయంలో ఏపీలో వైజాగ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు 26వ ర్యాంక్, విజయవాడ విమానాశ్రయానికి 35వ ర్యాంక్ దగ్గరగా... తిరుపతి, రాజమండ్రి విమానాశ్రయాలకు వరుసగా 45, 53వ ర్యాంక్స్ దక్కాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో షాకింగ్ నిజాలు!

**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ ఉదంతంలో విస్తుపోయే షాకింగ్ నిజం తాజాగా వెలుగు చూసింది.

దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ ఉదంతంలో విస్తుపోయే షాకింగ్ నిజం తాజాగా వెలుగు చూసింది. ట్యాపింగ్ లో భాగంగా ఇప్పటికే ఇద్దరు.. ముగ్గురు హైకోర్టు జడ్జిల ఫోన్ల మీద నిఘా పెట్టిన వైనం వెలుగు చూసినప్పటికీ.. అందుకు భిన్నంగా తాజా రిపోర్టు స్పష్టం చేస్తున్న అంశం ఏమంటే.. తెలంగాణ హైకోర్టుకు చెందిన 18 మంది న్యాయమూర్తుల ఫోన్లపై నిఘా ఉంచిన షాకింగ్ నిజం వెలుగు చూసింది. ట్యాపింగ్ కేసుకు సంబంధించిన నిందితుడి కంప్యూటర్ లో ఈ విషయాల్ని గుర్తించినట్లుగా తెలుస్తోంది.

ఇందులో ఐదుగురు మహిళా న్యాయమూర్తుల సమాచారం కూడా ఉన్నట్లుగా తేలినట్లుగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు నాయకత్వంలోని టీంపై కేసు నమోదై.. దీని



విచారణ కొన్ని నెలలుగా సాగుతోంది. ఈ కేసులో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు.. వారు అధికారింగా వినియోగిస్తున్న కంప్యూటర్లను విశ్లేషించటానికి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు పంపారు. ఈ కేసులో మూడో నిందితుడిగా ఉన్న భుజంగరావు కంప్యూటర్ హార్డ్ డిస్కుకు సంబంధించి పోలీసులకు ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు అందింది.ఇందులో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నియోజకవర్గ నేతలు.. ఎమ్మెల్యే అభ్యర్థులు.. పలువురు న్యాయమూర్తుల ప్రొఫైళ్లు ఉన్నాయి. ఈ మధ్యన రిటైర్ అయిన ముగ్గురు ప్రొఫైళ్లతో పాటు మొత్తం 18 మంది హైకోర్టు జడ్జిల ప్రొఫైళ్లు ఉన్నాయి. అందులో ప్రమోషన్ లో భాగంగా సుప్రీంకోర్టుకు వెళ్లిన న్యాయమూర్తి సమాచారం ఉండటం గమనార్హం.నిఘా ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల్లో తెలంగాణ హైకోర్టు నుంచి ఇతర హైకోర్టులకు బదిలీ అయిన మరో ముగ్గురు జడ్జిల వివరాలూ ఉన్నట్లుగా తేలింది. హైకోర్టు న్యాయమూర్తులకే పరిమితం కాకుండా ఏసీబీ కోర్టుల్లోని ఒక కీలక జడ్జి ప్రొఫైల్ ఉన్నట్లుగా గుర్తించారు. ఈ ప్రొఫైళ్లలో వారి ఫోటోలు.. పుట్టుపూర్వోత్తరాలు.. విద్యాభ్యాసం.. ఉద్యోగ ప్రస్థానం.. కుటుంబ సభ్యుల వివరాలుఅందులో ఉన్నట్లుగా తెలిసింది. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు పూర్తి వివరాలు బయటకు వస్తే సంచలన అంశాలు మరిన్ని వెలుగు చేసే వీలుందని చెబుతున్నారు. అదే జరిగితే..చేసుకోవటం ఖాయం.

# డీప్ సీక్ ను ఆ విషయాల్ని అడగొద్దు బాస్!




**చైనా:** యావత్ టెక్ ప్రపంచంలో సంచలనంగా మారిన చైనా డీప్ సీక్ కు సంబంధించి విశేషాలు బయటకు వస్తున్నాయి. ఇప్పుడున్న ఏఐ టూల్స్ కు సవాలు విసిరేలా.. ఓపెన్ ఫ్రీ సోర్సుతో వచ్చిన డీప్ సీక్ మీద అందరికి ఆసక్తి వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో చైనాకు సంబంధించిన వివాదాస్పద అంశాలపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పని డీప్ సీక్ తీరును పలువురు తప్పు పడుతున్నారు. ఇదిలా ఉండగా.. డీప్ సీక్ లెక్క తేల్చేందుకు.. అదిచ్చే సమాధానాలను పలు విధాలుగా పరీక్షించేందుకు పలు ప్రశ్నల్ని సంధించినప్పుడు ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తున్నాయి,మిగిలిన ఏఐ టూల్స్ అయిన జెమినా.. చాట్ జీపీటీలు ఇవే ప్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇవ్వటం గమనార్హం. దీంతో.. డీప్ సీక్ ఇచ్చే సమాచారంపై చైనా సర్కారు సెన్సార్ షిప్ కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోన్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఈ చాట్ బాట్ ను పలు వివాదాస్పద అంశాల్ని ప్రస్తావించినప్పుడు ఎలాంటి సమాధానాల్ని ఇస్తుందో చూసినప్పుడు.. దీని పని తీరు ఏ రీతిలో ఉంటుందన్న విషయంపై పూర్తి క్లారిటీ వస్తుందని చెప్పాలి.అదే సమయంలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వైట్ హౌస్ నుంచి తాజాగా విడుదలైన అధికారిక ఉత్తర్వు ఏమిటి? చక్కటి జోక్ ఏదైనా చెప్పు లాంటి అంశాలపై రెప్పపాటులో బదులిస్తున్న డీప్ సీక్.. పలు వివాదాస్పద అంశాలు.. ముఖ్యంగా చైనాకు ఇబ్బంది కలిగించే అంశాలపై 'డీప్ సీక్' మాత్రం తెలివిగా తప్పుకుంటోంది. అదెల రియాక్టు అవుతుందన్నది చూస్తే..తియానన్మెన స్క్వేర్1989 జూన్ నాలుగున బీజింగ్ లోని తియానన్మెన్ స్క్వేర్ లో జరిగిన అందోళనలో పెద్ద ఎత్తున యువత పాల్గొంది. ఈ సందర్భంగా చైనా ప్రభుత్వం కఠినంగా అణిచివేసింది. దీంతో.. వేలాది మంది ఆందోళనాకారులు మరణించారు. ఇదే అంశంపై అడిగితే..“ఈ రకమైన ప్రశ్నను ఎలా ఎదుర్కోవాలో ఇంకా నాకు కచ్చితంగా తెలీదు. ఎలా సమాధానం చెప్పాలో తెలీనందుకు సారీ” అని బదులిస్తోంది.భారత్ - చైనాకు సంబంధించిన వివాదాస్పద అంశాలు.. చైనా - తైవాన్ సంబంధాలు.. ఇతర రాజకీయ సున్నిత అంశాలపైనా ప్రశ్నిస్తే.. ఒకేలాంటి క్షమాపణలు చెప్పటం కనిపిస్తోంది. చైనా అంతర్గత అంశాలపైనా ఆచితూచి స్పందిస్తోంది. వాయువ్య చైనాలోని జిన్జియాంగ్ ప్రావిన్స్ లో వీగర్ ముస్లిం పట్ల చైనా ప్రభుత్వం అణిచివేసిన వైనంపై ప్రశ్నించినప్పుడు.. “ఈ ప్రశ్నా ప్రస్తుత పరిధికి అతీతమైంది” అంటూ బదులిస్తోంది.ఆసక్తికరమైన అంశం ఏమంటే చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గురించి అడిగినా.. తన ప్రస్తుత పరిధికి మించిందన్న సమాధానాన్ని ఇస్తోంది. అదే సమయంలో కొన్ని ప్రశ్నలకు చైనాకు అనుకూలమైన ఆన్సర్లు ఇవ్వటం గమనార్హం. 'నాన్షా ద్వీపాలు. వాటిపై ఎవరికి హక్కు ఉంది' అని ప్రశ్నిస్తే.. ఆ జలాలపై చైనాకు తిరుగులేని సార్వభౌమాధికారం ఉందంటూ చైనా ప్రభుత్వ అధికారిక ప్రకటనల్లో ఎలా అయితే చెబుతారో అలాంటి సమాధానాన్నే డీప్ సీక్ చెప్పటం గమనార్హం. వివాదాస్పద అంశాలపై తన వద్ద ఇంకా ఆ సమాచారం లేదన్న డీప్ సీక్.. భారత్ - చైనా మధ్య జరిగిన యుద్ధం లాంటి చారిత్రక అంశాల్ని ప్రశ్నిస్తే.. తెలివిగా తప్పించటం కనిపిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో 'సారీ.. ఇస్తోంది.

# సీఎం బందోబస్తుకు వెళ్తూ తుపాకీతో కాల్చుకుని ఎస్సై ఆత్మహత్య



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు పెనుగొండ పర్యటనకు వెళ్తూ ఓ వీఆర్ ఎస్సై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఏపీలో జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు గ్రామీణ పీఎస్‌లో వీఆర్‌లో ఉన్న ఎస్ఐ ఏజీఎస్ మూర్తి స్టేషన్‌లో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సీఎం చంద్రబాబు శుక్రవారం పెనుగొండలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వీఆర్‌లో ఉన్న మూర్తికి బందోబస్తు విధులు అప్పగించారు. నిన్న భీమవరం డిపో నుంచి తుపాకీ తెచ్చుకుని తణుకు గ్రామీణ పీఎస్‌కు రిపోర్టు చేయడానికి వచ్చాడు. అయితే ఈరోజు ఉదయం స్టేషన్‌లో వెంట తెచ్చుకున్న తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం రావడంతో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది అప్రమత్తమై అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పడికే ఆయన మృతి చెందాడు. గత కొన్ని రోజుల క్రితం ఎస్సై మూర్తిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేసి వీఆర్‌లో ఉంచారు. ఎస్సై ఆత్మహత్య విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారులు విచారం వ్యక్తం చేశారు. తణుకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో గులియన్ బారే సిండ్రోమ్ కేసు



**హైదరాబాద్:** కొన్నిరోజులుగా మహారాష్ట్రను వణికిస్తున్న గులియన్ బారే సిండ్రోల్ హైదరాబాద్‌కూ వచ్చేసింది. సిద్దిపేటకు చెందిన ఓ మహిళలకు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం బాధితురాలు ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే మహారాష్ట్రలోని పుణెలో 130కిపైగా జీబీఎస్ కేసులు నమోదైన విషయం తెలిసిందే. రాష్ట్రంలో తొలి బీజీఎస్ కేసు నమోదవడంతో అధికారులు అప్రమత్తమవుతున్నారు. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు ఈ వైరస్ బారినపడే అవకాశాలు ఉన్నాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇదని తెలిపారు.ఈ వైరస్ సోకిన వ్యక్తికి ఒళ్లంతా తిమ్మిరిగా ఉంటుందని, కండరాలు సైతం బలహీనంగా మారడంతో పాటు డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. కలుషిత ఆహారం తీసుకోవడం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుందని వెల్లడించారు. అయితే ఈ వైరస్ వల్ల ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని, జీబీఎస్ అంటు వ్యాధి కాదని, చికిత్స పొందుతూ నయం చేసుకోవచ్చన్నారు.

# త్రివేణీ సంగమంలో 30 కోట్ల మంది పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా కొనసాగుతోంది. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ ఈ కుంభమేళాలో 30 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ అధికారులు తాజాగా ప్రకటించారు.కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఈనెల 30వ తేదీ వరకూ 30 కోట్ల మంది త్రివేణీ సంగమంలో నదీ స్నానాలు ఆచరించినట్లు తెలిపారు. ఇక ఇవాళ ఉదయం 8 గంటల వరకూ 43 లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా ఏకంగా 10 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం తెలిపింది. కాగా, సంక్రాంతి సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహా కుంభమేలా ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగే ఈ కుంభమేళాలకు దాదాపు 50 కోట్ల మంది హాజరవుతారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది.

# 'అది మాత్రం మరిచిపోవద్దు'

## 'ఏఐ'పై యువతకు అంబానీ కీలక సూచనలు!



**చైనా :** ప్రస్తుతం ప్రపంచం మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించిన చర్చ విపరీతంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. పైగా... ఇటీవల చైనా రూపొందించిన కొత్త ఏఐ మోడల్ డీప్ సీక్ ఎంట్రీతో ఈ చర్చ మరింత బలంగా జరుగుతుంది. పైగా అది ఉచితం కావడంతో.. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది యూజర్స్ దాన్ని ఉపయోగిస్తున్నారని అంటున్నారు.ఇందులో భాగంగా... యాపిల్ యాప్ స్టోర్ లో ఇప్పటికీ డీప్ సీక్ యాప్ అగ్రస్థానంలో ఉండగా.. అటు గూగుల్ ప్లే స్టోర్ లోనూ ఇదే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని చెబుతున్నారు. అమెరికాలోనే కాకుండా సుమారు 51 దేశాల్లోని ప్లే స్టోర్స్ లో ఇదే అగ్రస్థానంలో ఉంది. ఈ సమయంలో.. ఏఐ పై ఆందోళన వ్యక్తం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు అంబానీ.అవును... గుజరాత్ లోని పండిట్ దీన్ దయాళ్ ఎనర్జీ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో ప్రసంగించిన అనిల్ అంబానీ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని.. అయితే, ఈ క్రమంలో సొంతంగా ఆలోచించడం మరవరాదని తెలిపారు. ఈ ఏఐ వల్ల సొంత ఆలోచనలు వదులుకోవద్దని అన్నారు.ఇదే సమయంలో.. ఏఐ ఒక టూల్ లా ఉపయోగపడుతుందంటే అంగీకరిస్తున్నాను కానీ.. మన మేధస్సును ఉపయోగించుకోవడం మాత్రం మరిచిపోవద్దని అన్నారు. కాలేజీ పూర్తి అయిన తర్వాత అసలైన లైఫ్ లో అడుగుపెట్టనున్నారని.. అక్కడ టీచర్స్ ఉండరని.. మీరు నేర్చుకునేది మీ మీ సొంత అనుభవాల ద్వారా మాత్రమే అని అంబానీ పేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏఐ హల్ చల్ చేస్తున్న వేళ.. మరోపక్క ఏఐ ఆధారిత సంస్థలపైనే ప్రపంచ వ్యాప్తంగా లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతున్న సమయంలో.. యువత ఏఐ కి అడిక్ట్ అవుతున్నారనే చర్చ మొదలైన తరుణంలో అంబానీ వ్యాఖ్యలు ప్రధాన్యత సంతరించుకున్నాయి.

# గ్రేటర్‌లో స్మార్ట్ బిన్‌లు: ఇలంబరిది



**హైదరాబాద్ సిటీ:** గ్రేటర్ రోడ్లపై చెత్త కుప్పలు కనిపించకుండా మరో ప్రయోగానికి జీహెచ్ఎంసీ శ్రీకారం చుడుతోంది. పైలట్ ప్రాజెక్టుగా పలు సర్కిళ్లలో స్మార్ట్ బిన్‌లు ఏర్పాటు చేయనున్నట్టు కమిషనర్ ఇలంబరిది తెలిపారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ (జీవీపీ)తొలగించే అవకాశం లేనిచోట వీటిని అందుబాటులో ఉంచనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 800లకుపైగా జీవీపీలు ఉన్నాయి. పలుమార్లు ప్రయత్నం చేసినా.. ఆ ఏరియాల్లో జీవీపీల తొలగింపు సాధ్యపడడం లేదని అధికారులు చెబుతున్నారు. పలుచోట్ల బిన్‌లు ఉన్నా.. అవి నిండిపోవడంతో పక్కన చెత్త వేస్తున్నారు.కొందరు ఇష్టారాజ్యంగా విసిరేస్తున్నారు. దీంతో రహదారులు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు స్మార్ట్ బిన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సెన్సార్ ఉండే బిన్‌లలో చెత్త ఎంతమేర ఉందన్నది ఆటోమేటిక్‌గా తెలిసిపోతుంది. 25 శాతం, 50 శాతం బిన్‌లు నిండినప్పుడు సెంట్రల్ సిస్టమ్‌కు అలర్ట్ వస్తుంది. దాని ఆధారంగా ఆ మార్గంలోని జీహెచ్ఎంసీ వాహనాలు వెంటనే బిన్‌లను తొలగిస్తాయి. లండన్, సింగపూర్ వంటి నగరాల్లో చెబుతున్నారు.

# కర్నూల్ లో హైకోర్టు బెంచ్ చోటు చేసుకున్న కీలక పరిణామం!





**కర్నూలు :**వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా.. రహదారులు-భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవోలకు లేఖ రాశారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన మరో హామీ నెరవేరబోతోంది! ఇందులో భాగంగా... కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది! కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. బెంచ్ ఏర్పాటు కోసం రాష్ట్ర మంత్రిమండలి తీర్మానం చేయడం.. ఆ తర్వాత అసెంబ్లీలోను తీర్మానం చేయడం తెలిసిందే. ఈ సమయంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.అవును... కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇందులో భాగంగా.. 15 మంది న్యాయమూర్తులకు సరిపడా సౌకర్యాలకు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) శ్రీనివాస శివరాం.. కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు లేఖ రాశారు.ఈ క్రమంలో... వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా.. రహదారులు-భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవోలకు లేఖ రాశారు. ఈ సందర్భంగా... హైకోర్టు కోరిన సౌకర్యాలతో ప్రభుత్వ / ప్రైవేటు భవనాలు ఉన్నాయా.. లేదా.. అనే విషయాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని కోరారు.ఈ సమయంలో 15 మంది న్యాయమూర్తులకు సరిపడా మౌలిక సదుపాయాలు, కోర్టు కాంప్లెక్స్, కోర్టు గదులు, సిబ్బంది గదులు, లాయర్ల వసతి, కోర్టు సిబ్బంది నివాస సౌకర్యాలు మొదలైన వాటికోసం అవసరమైన భవనాల కోసం ఉన్నతాధికారులు విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కర్నూలు నగర శివారులోని భవనాన్ని పరిశీలించారని అంటున్నారు.కర్నూలు నగర శివారులోని దిన్నెదేవరపాడులో ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి నూతన భవనాన్ని అధికారులు అత్యాధునికంగా సుమారు రూ.25 కోట్లతో నిర్మించారు. ఇందులో కోర్టు అవసరాలకు ఉపయోగపడే నాలుగు విశాలమైన హాళ్లు, స్పెషల్ రూములు అందుబాటులో ఉన్నాయి. దీనికి అనుబంధంగా నాలుగు సూట్ రూములతో గెస్ట్ హౌస్ ఉంది.అయితే... ఇక్కడ 15 మంది న్యాయమూర్తులకు సరిపడా సౌకర్యాలు లేవు. దీంతోపాటు బి. తాండ్రపాడులోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో, సిల్వర్ జూబ్లీ కాలేజ్ క్యాంపస్ లోని క్లస్టర్ యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ భవనంలో ఖాళీగా ఉన్న 50 గదులను అధికారులు పరిశీలించారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే అన్నీ అనుకూలంగా జరిగితే వీలైనంత తొందరలోనే కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు కానుందని అంటున్నారు. దీంతో... ఎన్నికల ముందు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా కూటమి పార్టీలు ఇచ్చిన మరో కీలక హామీ నేరవేరబోతోందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

# ఉక్కు ప్యాకేజీ క్రెడిట్ కమలానిదేనా !



**విశాఖపట్నం:**దాంతో బీజేపీ నేతలు తమకు తాముగానే విశాఖ ఉక్కు కోసం అర్ధిక సాయం అందించామని చెప్పుకుంటున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ ఆర్ధిక ప్యాకేజిని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంతే ఆ తరువాత టీడీపీ దాని మీద భారీ ప్రచారం చేసుకుంది. చంద్రబాబు వల్లనే ఇది సాధ్యమైంది అని టీడీపీ మంత్రులు ఎమ్మెల్యేలు కీలక నేతలు అంతా గట్టిగా చెప్పుకున్నారు. దాంతో బీజేపీ నేతలు తమకు తాముగానే విశాఖ ఉక్కు కోసం అర్ధిక సాయం అందించామని చెప్పుకుంటున్నారు. అయితే అదంతగా జనంలోకి వెళ్లకపోవడంతో కేంద్రంలో ఉక్కు మంత్రిగా ఉన్న కుమారస్వామిని విశాఖ స్టీల్ ప్లాంట్ కి రప్పించి మరీ క్రెడిట్ అంతా మాదే అని చాలా గట్టిగానే చెప్పుకునే ప్రయత్నం చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రులకు సెంటిమెంట్ అని అందుకే దానిని కాపాడుతున్నామని చెప్పారు.ఇక కుమారస్వామి పర్యటనలో బీజేపీ నేతల హడావుడి ఎక్కువగా కనిపించింది. ఏపీకి చెందిన బీజేపీ ఎంపీ కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అలాగే మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు సహా బీజేపీ నాయకులు అంతా కలసి విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన కార్యక్రమంలో కనిపించారు.ఈ సందర్భంగా విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేసే ప్రసక్తి లేదు అని కుమారస్వామి చెప్పారు. లాభాల బాటను పట్టిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఉక్కు సమస్యలు మొత్తం తనకు తెలుసు అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అగ్రగామిగా నిలబెడతామని అన్నారు.తాను తొలిసారి కేంద్ర మంత్రి కాగానే విశాఖ ఉక్కుని సందర్శించానని ఆ మీదట కేంద్ర ప్రభుత్వంతో చర్చించి భారీ ప్యాకేజి వచ్చేలా చూశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ ని అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉందని అన్నారు.అయితే విశాఖ ఉక్కు కార్మికుల సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ఆసక్తిని చూపించాలని కార్మిక సంఘాలు అంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరిస్తామని స్పష్టగా ప్రకటించి కేబినెట్ ఆర్ధిక కమిటీ ఈ మేరకు తీర్మానం చేసిందని దానిని ఉపసంహరించుకుంటేనే తప్ప విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాదని తాము నమ్మలేమని అంటున్నారు.సొంత గనులు కేటాయించడానికి సెయిల్ లో విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోందని కూడా ప్రశ్నిస్తున్నారు. భారీ ప్యాకేజ్ తో విశాఖ ఉక్కు కష్టాలు తీరవని సమగ్రమైన కార్యాచరణను సిద్ధం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ ఆర్ధిక ప్యాకేజిని చూపించి ఉక్కు నగరంలో పట్టు సాధించేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలలో భాగమే కేంద్ర మంత్రి రాక అని అంటున్నారు. ఒక వైపు అయిదారు నెలలుగా ఉక్కు కార్మికులకు జీతాలు లేవని మరో వైపు వీఆర్ ఎస్ పేరుతో రెండు వేల మందిని ఇంటికి పంపుతున్నారని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలో పూర్తి నిబద్ధతతో చిత్తశుద్ధితో బీజేపీ వ్యవహరించాలని కోరుతున్నారు. ఇక చూస్తే విశాఖకు వచ్చిన కేంద్ర మంత్రి వెంట బీజేపీ నేతలు కనిపించారు. ఎటు చూసినా కాషాయ పార్టీ తోరణాలు కనిపించాయి. దాంతో ఇది పూర్తిగా బీజేపీ కార్యక్రమంగానే సాగిపోయింది.

# వేసవికి ముందే వాటర్ ట్యాంకర్లకు పెరిగిన గిరాకీ




**హైదరాబాద్:** వేసవి ఇంకా రాలేదు కానీ ఉదయం వేడి... రాత్రి చలితో ప్రజలు వణుకుతున్నారు. తాగునీటికి అప్పుడే డిమాండ్ అధికమవుతోంది. సహజంగా ఏప్రిల్, మేలో నీటికి డిమాండ్ పెరగడంతో ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుంది. ఈ ఏడాది చలికాలంలోనే పరిస్థితి ఇలా ఉంటే వేసవిలో ఏమిటన్నది జలమండలి అధికారులకు సైతం అంతుచిక్కడం లేదు. సైనిక్‌పురి డివిజన్ పరిధిలోని మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ పరిధిలో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది.మల్కాజిగిరి అల్వాల్ సర్కిల్ జలమండలి డివిజన్‌పరిధిలో మొత్తం 10 సెక్షన్లు ఉన్నాయి. ట్యాంకర్ల కోసం సైనిక్‌పురి, మౌలాలి, లోతుకుంట, కౌకూర్ 4 సెక్షన్‌లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ట్యాంకర్ల డిమాండ్ కూడా పెరుగుతుండటంతో దానికి అనుగుణంగా ఫిల్లింగ్ కేంద్రాలను కూడా పెంచాల్సిన అవసరం ఉంది. గతేడాది 2024లో మార్చిలో డిమాండ్ పెరగగా.. ఈ సారి జనవరిలోనే ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది.గతేడాది రోజుకు 43.. ఈ ఏడాది రోజుకు 52 మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ డివిజన్ పరిధిలో గతేడాది జనవరిలో రోజుకు 43 ట్యాంకర్లు బుక్ అయ్యాయి. ఈ ఏడాది 2025 జనవరిలో ఇప్పటి వరకు రోజుకు దాదాపు 52 ట్యాంకర్లు బుకింగ్ అవుతుండటం గమనర్హం. గతేడాది పోలిస్తే రోజుకు 9 ట్యాంకర్లు అదనం.. యాప్రాల్, కౌకూర్, మచ్చబొల్లారం, తుర్కపల్లి భూదేవినగర్, మౌలాలి, సైనిక్‌పురి, ఇందిరానగర్, కానాజిగూడ అత్యధికంగా డిమాండ్ ఉంది.ప్రస్తుతానికి డివిజన్ పరిధిలో రెండు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా అవుతుండటం.. తాగునీరు సరిపడా సరఫరా కాకపోవడం.. మధ్యమధ్యలో సరఫరాలో అంతరయాం కలగుతుండటంతో ట్యాంకర్లకు డిమాండ్ పెరగడానికి కారణమని జలమండలి అధికారులు పేర్కొంటున్నారు. రోజురోజుకు కాలనీలతో పాటు జనాభా పెరగడం కూడా మరోకారణం. రాబోయే వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్లను సరఫరా చేయడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నామని జలమండలి జీఎం సునీల్ పేర్కొన్నారు.

# పదకొండేండ్లుగా నిర్మాణంలోనే వెంకటేశ్వరస్వామి ఆలయం.. పట్టించుకోని దేవాదాయశాఖ



**కేశంపేట:** సొంత ఊరికి ఏదైనా చేయాలనుకున్న ఆ వ్యక్తికి ఆలోచన వచ్చిందే అదునుగా తనకున్న వ్యవసాయ భూమిలో 20గుంటల భూమి ఆలయ నిర్మాణంకోసం కేటాయించాడు. తన శక్తి మేరకు సొంత డబ్బులను వెచ్చించి వెంకటేశ్వరస్వామి, అలివేలుమంగ పద్మావతి అమ్మవార్ల ఆలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు అవసరమవుతుండడంతో తన వద్ద ఉన్న డబ్బులు చాలక ఆర్థిక భారాన్ని భరించలేక దేవాదాయశాఖలో విలీనం చేశారు. ప్రారంభంలో కొంతమేర పనులు చేసినప్పటికీ.. దేవాదాయశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటికీ ఆలయ నిర్మాణం పూర్తికాలేదు. గత 11 ఏండ్లుగా నిర్మాణంలోనే ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం.రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం బొదునంపల్లి గ్రామానికి చెందిన హరీశ్వర్‌రెడ్డి తన సొంత ఊరికి ఏదైనా చేయలన్న ఉద్దేశంతో తనకున్న వ్యవసాయ భూమిలో 20 గుంటల భూమిని వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణంకోసం కేటాయించుకున్నారు. తన సొంత డబ్బులతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతుండడంతో ఆర్థిక భారంవల్ల దేవాదాయశాఖలో విలీనం చేశాడని గ్రామస్తులు చెబుతున్నారు.చలనంలేని దేవాదాయశాఖబొదునంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు 11ఏళ్లుగా సాగుతున్నాయంటే దేవాదాయఖ అధికారుల పనితీరును అర్థం చేసుకోవచ్చని గ్రామస్తులు వాపోతున్నారు. పల్లెల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు మన సంస్కృతీ సాంప్రాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న ఉద్దేశ్యంతో వ్యవహరించే దేవాదాయశాఖ అంటిముట్టనట్లు వ్యవహరిస్తుండడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు స్పందించి ఆలయ నిర్మాణంలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.దాతలైనా స్పందించాలి..దేవాదాయశాఖ అధికారులు పనులను నత్తనడకన చేస్తుండడంతో నిర్మిణం ముందుకు సాగడంలేదని గ్రామానికి చెందిన హరికుమార్ అన్నారు. అనుకున్న బడ్జెట్ కంటే అధికమొత్తం డబ్బులు అవసరమవుతుండడంతో పనులు ముందుకు సాగడంలేదని చెప్పారు. దాతలు ముందుకొచ్చి ఆలయానికి అండగా నిలిచి నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తే బాగుంటుందన్నారు. అటు అధికారులైనా, ఇటు దాతలైనా ఎవరైనా స్పందించి త్వరలో ప్రారంభించేందుకు కృషి చేయాలని చెప్పారు.పదకొండేళ్లుగా ఎదురుచూస్తున్నాం..వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంకోసం గత పదకొండేళ్లుగా ఎదురుచూస్తున్నామని బొందుపల్లికి చెందిన పాండు అన్నారు. పలుమార్లు దేవాదాయశాఖ అధికారులవద్దకు వెళ్లినప్పుడు సమాధానం బాగానే వస్తున్నా పనుల్లో వేగం మాత్రం లేదని చెప్పారు. దీంతో ఇప్పటి వరకు ఇంకా మరో 20 శాతం పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులందరు తలోచేయి వేసి మిగిలిన పనులు పూర్తి చేస్తే బాగుంటుందని వెల్లడించారు.

# మహిళలకు బ్యాడ్ న్యూస్.. నేటి బంగారం, వెండి ధరలు ఇవే..



**ఢిల్లీ :**దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర గురువారం రూ.76,250 ఉండగా.. నేడు (31-01-2025) తులానికి రూ.10 పెరిగి రూ.76, 260కు చేరుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర నిన్న రూ.83,170 ఉండగా.. తులానికి రూ.10 పెరిగి నేడు రూ.83,180 వద్ద కొనసాగుతోంది. వెండి కిలో ధర నిన్న రూ.83,180 ఉండగా నేడు రూ.100 పెరిగి రూ.98,600కు చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే రూ.10 పెరిగి రూ.76,110కు చేరింది. అలాగే 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.10 పెరిగి రూ.83,030 వద్ద కొనసాగుతోంది. వెండి విషయానికి వస్తే నిన్న కిలో ధర రూ.1,06,000 ఉండగా నేడు రూ.100 పెరిగి 1,06,100కు చేరింది

# సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై చర్యలు



**అమరావతి :** సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. నూతన టెక్నాలజీ సహాయంతో రాష్ట్రంలో నేరాలను అరికడతామని వెల్లడిం చారు. శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు.ఏపీ పోలీసు శాఖలో ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ టెక్నాలజీతో పోలీసుల సేవలను కొనసాగిస్తామని కొత్త డీజీపీ అన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తానని పేర్కొన్నారు.పదవీ విరమణ చేస్తున్న ద్వా రకా తిరుమలరావు మాట్లాడుతూ సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశానని అన్నారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని వివరించారు. గడి చిన కొన్ని రోజులుగా సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పని చేశారని వివరించారు. క్రమ శిక్షణ, నిజాయితీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు అన్నారు.

# వైద్యురాలిపై సామూహిక అత్యాచారం కేసులో తమిళనాడు కోర్టు సంచలన తీర్పు..!

**తమిళనాడు:**తమిళనాడు వెల్లూరులో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో తమిళనాడు మహిళా కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. నలుగురు నిందితులకు కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే, ఒక్కొక్కరికి రూ.25వేల జరిమానా విధించింది. 2022లో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఘటనను పలువురు సభ్యులు శాసనసభలో లేవనెత్తారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. మార్చి 16, 2022న, తమిళనాడులోని వెల్లూరులో ఒక మహిళా వైద్యురాలు తన స్నేహితుడితో కలిసి సినిమాకి వెళ్లారు. సినిమా అయ్యాక అర్ధరాత్రి ఇద్దరూ థియేటర్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తున్నారు.అదే సమయంలో ఆటో అటువైపుగా వచ్చింది. అప్పటికే ఆ ఆటోలో నలుగురు వ్యక్తులు ఉన్నారు. సదరు వైద్యురాలు డ్రైవర్‌ని ఆసుపత్రి వరకు వెళ్లాలని చెప్పింది. ఆ తర్వాత ఆటో ఎక్కి బయలుదేరింది. కొద్దిసేపటి తర్వాత డ్రైవర్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలోనే కాకుండా.. మరో రూట్‌లో వెళ్లడంతో పాటు ఆటోను స్పీడ్‌గా నడపడం మొదలుపెట్టాడు.



సదరు వైద్యురాలు ఎందుకు వేరే రూట్‌లో వెళు తున్నామని డ్రైవర్‌ను ప్రశ్నించగా.. రాత్రి సమయంలో ఆ రూట్ మూసి ఉంటుందని చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత శ్మశానవాటిక సమీపంలోని నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి ఆటోను నిలిపాడు.ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులతో పాటు డ్రైవర్ వైద్యురాలితో పాటో ఆమె మిత్రుడిని కొట్టి బెదిరించారు. ఆ తర్వాత ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా ఆమె వద్ద రూ.40వేలతో పాటు బంగారాన్ని సైతం లూటీ చేశారు. లేడీ డాక్టర్ కొద్దిరోజులు భయంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. కొద్దిరోజులకు ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. తాగిన మత్తులో సామూహిక అత్యాచారం చేసినట్లు అంగీకరించారు.కొద్దిరోజులకు మిగతా నిందితులను సైతం అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్ పార్థిబన్, రోజువారీ కూలీ మణి అలియాస్ మణికందన్,

అతని స్నేహితులు భరత్, సంతోష్‌లను అరెస్టు చేశారు. ఐదో నిందితుడు మైనర్ కావడంతో జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన వెల్లూరు సెషన్స్ (ఫాస్ట్ ట్రాక్ మహిళా కోర్టు) జడ్జి ఎస్ మాగేశ్వరి భాను రాక ముందు నిందితులను హాజరుపరచగా.. నలుగురు నిందితులను దోషులుగా తేలుస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష విధించారు. రూ.25వేల జరిమానా చెల్లించాలని ఆదేశించారు.

# పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్రం కృషి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**అమరావతి :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రసంగంలో పోలవరంప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. ఇందుకుగాను కేంద్రం రూ. 12వేల కోట్లను కేటాయించిందని వెల్లడించారు.గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేసి ఘన విజయం సాధించింది. అప్పటి వైసీపీప్రభుత్వాన్ని ఓడించి కూటమి అధికారంలోకి వచ్చింది. ఏపీ నుంచి 21మంది కూటమి సభ్యులు ఎంపీలుగా గెలిచారు. దీంతో దేశంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో అతిపెద్ద భాగస్వామ్య పార్టీగా కూటమి ఆవిర్భవించింది.అప్పటి నుంచి రాష్ట్రానికి కేంద్రం కొత్త పథకాల మంజూరు, నిధుల కేటాయింపునకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తుంది. ఇందులో భాగంగా ఏపీకి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే రూ. 12 వేల కోట్లను మంజూరు చేసింది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు మూడు విడతలుగా మరో రూ. 11,440 కోట్లను మంజూరు చేసింది.పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కూడా హడ్కో ద్వారా సుమారు రూ. 18వేల కోట్లను రుణంగా ఆయా సంస్థల ద్వారా కేటాయించింది. జాతీయ రహదారుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, గ్రీన్ హైడ్రోజన్ నిధులను కేటాయించింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బడ్జెట్ అంటే..... ప్రజల నడ్డి విరచడమేనా ?




బడ్జెట్ అంటే పన్నులతో పీక్కు తినడం అన్న భావన రూఢీ అయ్యింది. ఎక్కడి నుంచి ఏ రూపంలో ఎంత వసూలు చేయవచ్చో అన్న లెక్కలు కట్టి..దానికి కొంత జోడించి...కొన్ని పనులను కొంత కేటాయింపులు చేసి చూపడమే బడ్జెట్. ఈ లెక్కల ప్రకారం వచ్చే ఆదాయానికి, చెల్లించే ఖర్చులకు లెక్కల పొంతన కుదరాలి. నిజానికి ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని దేశాన్ని నడపడానికి ఉపయోగించాలి. జీతాలు, ఆస్పత్రులు, విద్యా, రైలు, రోడ్ల తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలి. అంతేగానీ ఉచితపథకాలతో దుబారా చేయరాదు. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు ఉంటే...వారు పన్నులు కట్టలేని దుస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే ప్రజలు సంపాదించు కున్న డబ్బుల్లో నేరుగా 30 శాతం ప్రభుత్వం లాగేసుకుంటుంది. ఉద్యోగుల నుంచి కూడా టిడిఎస్ ద్వారా నేరుగా లాగేసుకుంటుంది. అంటే మనం ఎంత సంపాదించినా ముందుగా 30శాతం బొక్క పెట్టుకోవాల్సిందే. అలాగే మనం పెట్టుకునే ఖర్చులకు లెక్కలు చెప్పుకోవాలి. ఇలా ఏటా మన సంపాదన నుంచి కాబూలీవాల వడ్డీలాగా చెల్లించుకోవాల్సిందే. తేడా వస్తే ప్రభుత్వం వారు దాడి చేసి, కేసులు పెట్టి వేధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా మన ఆర్థిక చట్టం నిర్దేశించుకున్నాం. అందుకే ఇన్‌కమ్ ట్యాక్స్ అనగానే ఉద్యోగులు, వ్యాపారులు భయపడుతుంటారు. నిజానికి ఇలాంటి భయాలు లేని ఆదాయపు చట్టం రావాలి. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వాటిని ఎలాగే కంట్రోల్ చేయడం లేదు. కనీసం పన్నుల భారం అయినా తగ్గుతుందా అంటే అదీ ఉండడం లేదు. కట్టిన డబ్బులతో అధికారంలో ఉన్న నేతలు వారి జల్సాలకు ఎక్కువగా వినయోగిస్తున్నారు. మంత్రులు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు కూడా మనం చెల్లించే పన్నుల నుంచే జీతభత్యాలు చెల్లించాలి. ఉద్యోగులకు కూడా జీతాలు, పెన్షన్లు కూడా ఇందులో నుంచే ఇవ్వాలి. ఇవి గాకుండా దేశంలో ఏ పని చేపట్టాలన్నా ఇందులో నుంచే ఖర్చు చేయాలి. ఇవన్నీ సమతూకం పాటించేలా, లెక్కలు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపొందిస్తారు. ఈ క్రమంలో దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.ఫిబ్రవరి 1న అంటే శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటాలాగానే పేద, మధ్యతరగతి ప్రజలు తమకు చేకూరే లబ్ది గురించి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మందికి బడ్జెట్ లెక్కలు పెద్దగా అర్థం కావు. బడ్జెట్‌లో దేనికి పెంచారు..దేనికి తగ్గించారు అని చూస్తుంటారు. సిగరెట్లు, మద్యం వంటి వాటికి ఏటా పన్నుపోటు తప్పదు. ఎలక్ట్రానిక్స్ తదితర దిగుమతి వస్తువలపైనా సుంకాలు పెంచుతూనే ఉంటారు. ఇలా పత్రికల్లో వచ్చిన, లేదా టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా ప్రజలు బడ్జెట్ గురించి బేరీజు వేసుకుంటారు. తమ జేబులకు ఎంత చిల్లు పడబోతున్నదో లేక్కలేసుకుంటారు. స్థూలంగా చెప్పాలంటే బడ్జెట్ ఇదే. కొన్ని ప్రధాన అంశాలపై దృష్టి పెట్టగలిగితే బ్జడెట్ గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. వాటిలోని గణాంకాలను అర్థం చేసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందు కు దేనిపై దృష్టి పెట్టాలో అర్థమవుతుంది. రుణాలు కాకుండా ప్రభుత్వ మొత్తం ఖర్చులు దాని ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకూ ఉంటుంది. ఇందులో రాబడి ఎంత..ఖర్చులు ఎంత అన్నది లెక్కలు వేస్తారు.బడ్జెట్లో ఆర్థికలోటును జీడీపీలో 4.9 శాతంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లోటుపై కేంద్రం ఏం చెప్తుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదరుచూస్తున్నాయి. అంవటే ఈ లోటు ఎలా పూర్తి చేస్తారన్నదే ఇక్కడ ప్రశ్న. అందుకు పన్నులు వేయడం వంటివి ప్రధానంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక లోటును తీర్చుకునేందుకు పలు రకాలుగా రుణాలు సేకరిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం స్థూల రుణ బడ్జెట్ రూ. 14.01 లక్షల కోట్లుగా ఉంది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్థూల రుణ బ్జడెట్ గురించి మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్రం పన్నుల ద్వారా ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే ఆదాయం సమకూర్చుకుంటుంది. 2024-25 బ్జడెట్‌లో స్థూల పన్ను ఆదాయాన్ని రూ.38.40 లక్షల కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.07 లక్షల కోట్లు, పరోక్ష పన్నుల ద్వారా రూ.16.33 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.11.1 లక్షల కోట్లుగా కేంద్రం అంచనా వేసింది. అయితే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 2024 మొదట్లో ఖర్చులు బాగా నెమ్మదించాయి. దీనికి ఎన్నికల కోడ్ కారణమనే చెప్పొచ్చు. కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో మూలధన వ్యయం ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది కేంద్రం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల కింద ఎంత ఖర్చు చేయనుందో బడ్జెట్ సమావేశాల్లో తెలియనుంది. 2024లో సాధారణ ప్రభుత్వ రుణం- జీడీపీ నిష్పత్తి 85 శాతం ఉండగా.. అందులో ఒక్క కేంద్ర ప్రభుత్వ రుణమే 57 శాతంగా ఉంది. నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రసంగంలో 2026-27 నుంచి జీడీపీలో ద్రవ్యలోటు తగ్గించేందుకు నిరంతరం ప్రయత్నిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. స్తు, సేవల పన్ను అంటే జీఎస్టీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. కావున 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీ రాబడి భారీగానే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 10.5 శాతంగా కేంద్రం అంచనా వేసింది. కాకపోతే వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని ఆర్థిక పండితులు చెబుతున్నారు. అయితే జిఎస్టీ పన్నులు తలకు మించిన భారంగా ఉన్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి వాటిపైనా 18శాతం జిఎస్టీ విధించడం వల్ల సామాన్యులు గగ్గోలు పెట్టినా కేంద్రం పట్టించుకోలేదు. మొత్తంగా పన్నుల హేతుబ్ధీకరణతో పాటు, ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అలాగే ధరల స్థిరీకరణకు చర్యలు కూడా అవసరం.





# ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం

**• అక్కడ ఆదాయపు పన్ను వర్తించదు • ఎంత సంపాదించుకున్న నో ట్యాక్స్**

**న్యూఢిల్లీ,జనవరి31:** రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను కూడా ఒక అంశం కావడంతో దీనిపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయన్న దానిపై ఉద్యోగుల్లో ఏటా ఆశలు ఉంటాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. టాక్స్ శ్లాబ్‌లు, మినహాయింపులపై ఎలాంటి ప్రకటన వస్తుందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఆదాయ పన్ను గురించి పట్టింపే లేని రాష్ట్రం మన దేశంలోనే ఒకటి ఉంది. ఎందుకంటే, ఆ రాష్ట్రంలో ఆదాయ పన్ను 100శాతం రద్దయింది. ఆ రాష్ట్రం.. 'సిక్కిం' ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఎనిమిదో బ్జడెట్ సమర్పణకు సిద్ధమయ్యారు, ఫిబ్రవరి 01 శనివారం రోజున కేంద్ర బ్జడెట్ 2025ను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో, భారతదేశంలోని ఏకైక పన్ను రహిత రాష్ట్రమైన సిక్కిం ఇప్పుడు హెడ్‌లైన్స్‌లోకి వచ్చింది. ఆదాయ పన్ను చట్టంలోని ఆర్టికల్ 371(ఈ) కింద, సిక్కిం నివాసితులు పూర్తి ఆదాయ పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో, ఇండియన్ యూనియన్‌లో సిక్కిం రాష్ట్రం విలీనమైన సమయంలో, భారత ప్రభుత్వంతో ఈ రాష్ట్రం ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సిక్కిం ప్రజలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు లభించింది. ఈ ప్రత్యేక హక్కు అక్కడి ప్రజల ఆదాయాన్ని పెంచుతోంది .. పెట్టుబడులను ఆకర్షిస్తోంది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగా కాకుండా, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను నుంచి 100 శాతం మినహాయింపు పొందారు, రూ.కోట్ల సంపాదించినా ఒక్క రూపాయి కూడా పన్ను కట్టక్కరలేదు. ఈ పన్ను రహిత ప్రత్యేకత సిక్కిం ఆర్థిక వృద్ధిని వడివడిగా నడిపిస్తోంది. పర్యాటకం, వ్యవసాయం / చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తోంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్ 1961 కింద 'సిక్కిమీస్' గా గుర్తింపు పొందిన అందరు వ్యక్తులు.. తాము సంపాదించే వడ్డీ రాబడి, డివిడెండ్‌లతో సహా ప్రతి రూపాయి ఆదాయంపైనా పూర్తి పన్ను మినహాయింపు పొందుతారు. సిక్కిం ప్రజలకు లభించే ఈ ప్రత్యేక హక్కుకు భద్రత కూడా కల్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఈ) / ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 10 ద్వారా ఈ మినహాయింపునకు రక్షణ ఏర్పాటు చేశారు. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల ప్రజలు ఒక పరిమితిని దాఖలు చేయడానికి, సాధారణంగా, జులై 31 చివరి తేదీగా ఉంటుంది. అయితే, సిక్కిం నివాసితుల ఆదాయం రూ.కోట్లకు చేరుకున్నప్పటికీ వాళ్లకు ఇన్‌కమ్ టాక్స్ రూల్స్ వర్తించవు. కాబట్టి, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను పత్రాలను కూడా సమర్పించాల్సిన అవసరం లేదు, ఐటి దాఖలు నుంచి మినహాయింపు పొందారు. ఆదాయ పన్ను చెల్లింపు మినహాయింపు మాత్రమే కాదు.. మార్కెట్ రెగ్యులేటర్ 'సెబీ', సిక్కిం నివాసితులకు పాన్ కార్డ్ అంశంలోనూ ప్రత్యేక మినహాయింపు ఇచ్చింది.

# గజిబిజిగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్




**• రెండు విధానాలతో చెల్లింపు దారుల్లో గందరగోళం • సరళీకరణ కోసం దేశ ప్రజల ఎదురుచూపు**

**న్యూఢిల్లీ,జనవరి31:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ను, ఫిబ్రవరి 1న, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమర్పించబోతున్నారు. ఈ బడ్జెట్ లో, కేంద్ర ప్రభుత్వం, దేశ ఆర్థిక విధానాల బ్లూప్రింట్‌ను వెల్లడిస్తుంది. పన్ను చెల్లింపుదార్లు ఈసారి బడ్జెట్ పై అధిక అంచనాలతో ఉన్నారు. పన్ను రేట్లు, రాయితీలు / మినహాయింపులపై ప్రకటనల కోసం ఎదురు చూస్తున్నారు. పాత ఆదాయ పన్ను విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి ప్రకటించవచ్చున్న చర్చ కూడా జరుగుతోంది. గత కొన్నేళ్లుగా, భారతీయ పన్నుల విధానంలో చాలా కీలక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం, మన దేశంలో రెండు ఆదాయ పన్ను వ్యవస్థలు ఉన్నాయి. సంప్రదాయంగా వస్తున్న పాత పన్ను విధానానికి ప్రత్యామ్నాయంగా, 2020లో, కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ డేటా ప్రకారం, ఆదాయ పన్ను పత్రాలు దాఖలు చేస్తున్న వ్యక్తిగత పన్ను చెల్లింపుదార్లలో 73 శాతం మంది కొత్త పన్ను విధానాన్ని అనుసరిస్తున్నారు. ఆదాయ పన్ను చట్టంలో సెక్షన్ 80అ కింద, రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులను మీ మొత్తం ఆదాయం నుంచి తీసివేయవచ్చు. తద్వారా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. ఉదాహరణకు, మీ ఆదాయం రూ.6 లక్షలు / మీరు రూ. 1.5 లక్షలను 80అ కింద పెట్టుబడి పెడితే, పన్ను పరిధిలోకి వచ్చే మీ ఆదాయం రూ.4.50 లక్షలు అవుతుంది, మీరు పను చెల్లించాల్సిన అవసరం లేదు. వార్షికాదాయం రూ. 6.50 లక్షల వరకు ఉన్నా మీరు పన్ను నుంచి పూర్తి మినహాయింపు పొందవచ్చు. రూ. 5 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు / సెక్షన్ 80అ కింద రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడిపై మినహాయింపు లభిస్తుంది. అంటే మీ రూ. 6.50 లక్షల ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదు.పాత పన్ను విధానంలో స్లాబ్ రేట్లు ప్రకారం రూ. 2.50 లక్షల వరకు ఆదాయంపై పూర్తిగా పన్ను మినహాయింపు ఉంది. రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల మధ్య ఆదాయంపై 5 శాతం పన్ను, రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల మధ్య ఆదాయంపై 20శాతం పన్ను, రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఆదాయంపై 30శాతం పన్ను, సీనియర్ సిటిజన్ (60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) కొన్ని అదనపు తగ్గింపులు పొందవచ్చు. పాత పన్ను విధానంలో, మీ ఖర్చులను లెక్కించడంలో మీకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మీ ఆదాయాన్ని ప్లాన్ ప్రకారం ఖర్చు చేస్తే, పన్ను ఆదా చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. కానీ ఇది సంక్లిష్టమైన పక్రియ / అందరికీ సులంభంగా అర్థం కాదు. కొత్త వ్యవస్థలో పన్ను దాఖలు చేయడం సులభం. ఇందులో మీరు ఎలాంటి పెట్టుబడి లేదా వ్యయానికి సంబంధించిన లెక్కలు సమర్పించాల్సిన అవసరం లేదు. పాత విధానంలో, మీ పెట్టుబడులు / ఖర్చుల వివరాలు ఇవ్వాలి, ఇది కొంచెం గజిబిజిగా ఉంటుంది. పన్ను రేట్లు - పాత విధానంలో, పన్ను రేట్లు కొంచెం ఎక్కువగా ఉన్నాయి. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉండగా, రూ. 3 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు, రూ. 6 లక్షల వరకు ఆదాయంపై కేవలం 5శాతం పన్ను మాత్రమే. ఫ్లెక్సిబిలిటీ- పాత విధానంలో, వివిధ పెట్టుబడులు / ఖర్చుల ద్వారా పన్నును తద్వారా మీ ఆదాయాన్ని ఆదా చేసుకోవచ్చు. కొత్త వ్యవస్థలో ఈ సౌలభ్యం లేదు. కానీ. పన్ను స్లాబ్‌లలో తగ్గింపు కారణంగా పన్ను తక్కువ పడుతుంది. మీ ఆదాయం, ఖర్చులు / పెట్టుబడి పద్ధతులపై ఇది ఆధారపడి ఉంటుంది.

# లక్ష్మీ శ్రీనివాస నిర్మాణ సంస్థ అధినేతి గుర్రం విజయలక్ష్మి అరెస్ట్

**బ్లాక్‌లిస్ట్ చేసిన పాస్ పోర్ట్ తో విదేశాలకు వెళ్తుండగా అదుపులో తీసుకున్న శంషాబాద్ విమానాశ్రయ సిబ్బంది దుండిగల్ పోలీసులకు సమాచారం అందడంతో అరెస్ట్ ఆపై రిమాండ్ కు తరలింపు**
**శ్రీ లక్ష్మీ శ్రీనివాస నిర్మాణ సంస్థ పేరుతో దుండిగల్ మల్లంపేట్ గ్రామంలో 325 అక్రమ విల్లాలు అమ్మి అమాయకుల వద్ద నుండి దాదాపు 400 కోట్లు వసూలు పలుమార్లు దుండిగల్ పిఎస్ లో ఎఫ్ఐఆర్ లు నమోదు**





**కుత్బుల్లాపూర్ :** గ్రేటర్ కమ్యూనిటీ పేరుతో దుండిగల్ గండిమైసమ్మ మండలంలోని మల్లంపేట్ గ్రామం సర్వే నెంబర్ 170/3, 170/4, 170/5లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి, సుమారు 325 అనుమతి లేని విల్లాలు నిర్మించి, దాదాపు 400 కోట్ల రూపాయల ఆర్థిక నేరానికి పాలుపడిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస నిర్మాణ సంస్థ అధినేత్రి గుర్రం విజయలక్ష్మి విదేశాలకు వెళ్లిపోతుండగా లుక్ ఔట్ నోటీస్ లో ఉన్న పాస్ పోర్ట్ స్టేటస్ ను గమనించిన విమానాశ్రయ సిబ్బంది, గురు వారం అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం దుండిగల్ పోలీసులకు సమాచారం అందించడంతో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. 2021వ సంవత్సరం నుండి దుండిగల్ పోలీస్ స్టేషన్ లో అక్రమాలపై పలు సెక్షన్ల క్రింద కేసు లు నమోదు అయ్యి ఉండడంతో పాస్పోర్ట్ బ్లాక్ లిస్ట్ చేశారు అధికారులు,
గత అక్టోబర్ లో కూడా ఆమె బౌరంపేట్ కత్వా చెరువులో నిర్మించిన 17 విల్లాలు కూల్చివేశారు హైడ్రా అధికా రులు. విజయలక్ష్మి అరెస్ట్ అయిన వార్తలు రావడంతో విల్లాలు కొన్న బాధితులు పోలీస్ స్టేషన్ కు చేరుకొని తమకు న్యాయం చెయ్యాలని కోరారు. లక్ష్మి శ్రీనివాస నిర్మాణ సంస్థ యొక్క ఆస్తులు జప్తు చేసి వెంటనే నష్టపోయిన బాధితులకు సొమ్మును తిరిగి చెల్లించాలని స్థానిక నేతలు డిమాండ్ చేశారు.

# వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

**సిపిఐ, ప్రజానాట్యమండలి, దళిత సంఘాల నాయకుల విజ్ఞప్తి**



**కుత్బుల్లాపూర్ :** వర్గీకరణ అమలు కొరకు ఎల్బీ స్టేడియం వద్ద ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోకన్వీనర్ డప్పు రామస్వామి, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని 30 సంవత్సరాల పోరాట ఫలితంగా వచ్చిన రిజర్వేషన్ అమలు కొరకు సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రం వెంటనే అమలు పరచాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో నిర్వహించే వేల గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమంలో కేవలం మాదిగలె కాకుండా అన్ని వర్గాల వారు హాజరై మద్దతు తెలిపాల్సిన అవసరం ఉన్నదని నాయకులు అన్నారు. ఇది ఒక మాదిగలకు సంబంధించిన అన్ని కులాలు తమతమ జనాభా ప్రాతిపాదికన పొందాల్సిన హక్కుల విజయంగా కూడా పరిగణించాలని ఎస్సీలు, బీసీలు ఐక్యమై ఈ దేశాన్ని పరిపాలించే విధంగా తయారు కావాలని ప్రజలను కోరా రు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర యాకయ్య, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయ కులు రాములు, దుర్గయ్య,వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్, గణేష్,స్వామి, లాలయ్య సార్, మల్లేష్ ప్రభాకర్, సోమన్న, జంబు, సామెల్, ముసలయ్య,రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ గా వెంకటేశ్వర్ నాయక్



**కుత్బుల్లాపూర్ :** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా వెంకటేశ్వర్ నాయక్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి వారికీ శుభాకాంక్షలు తెలి యజే సారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,
కుత్బుల్లాపూర్ ము న్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరి నాయక్, ఎల్లుగారి వేణు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవాలు ఫిబ్రవరి 3వ తేదీ నుండి ప్రారంభం



**కుత్బుల్లాపూర్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ లో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ 3వ వార్షికోత్సవాలు ఫిబ్రవరి 3వ తేదీ సోమవారం రోజు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఆలయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. 3వ తేదీ ఉదయం. 6:30 గంటలకు శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లికి అభిషేకము, 7:30 గంటలకు నవగ్రహ పూజ, వాస్తు పూజ, 8:30 గంటలకు గణపతి హెూమం, 10:30 గంటలకు పూర్ణాహుతి, సాయంత్రం 6 గంటలకు గంధము %ఁ% కుంకుమ అర్చన, 6:30 గంటలకు అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు రామ్ భ్రమ చారీ, కొండా బాబు, రాజు, ఆనంద్, బాలాజీ, నాగేశ్వర్ రావు 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గారి శ్రీమతి సతీమణి వాకిటి లలిత శ్రీహరి



**31/1/2025 : మహబూబ్ నగర్** జిల్లా కేంద్రం అప్పన్న పల్లి బృందావన్ గార్డెన్స్ లో మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా"వాకిటి శ్రీహరి గారి చిన్ననాటి మిత్రుడు పోలీస్ కృష్ణారెడ్డి గారి కూతురి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గారి సతీమణి శ్రీమతి వాకిటి లలిత శ్రీహరి ,ఎమ్మెల్యే గారి మిత్ర బృందం తదితరులుబి

# అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

**సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్ :** అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక పథకం అందాలని బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్ గారికి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకి ప్రతి ఒక్కరికి అందాలని అలాగే మున్సిపల్,రెవిన్యూ అధికారులు అందించే విధంగా వారు చూడాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రజా పాలనలో ప్రకటించిన లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని ఇళ్ళు ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్ల పథకం లో పేరు వచ్చిందని, ఇళ్ళు లేని పేద ప్రజల పేరు లిస్టులో రాలేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. కనుక వెంటనే అర్హులైన పేద ప్రజలకి సంక్షేమ పథకాలు అందాలని లేని పక్షంలో పేద ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని మున్సిపల్ తహషీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి దివ్యాంగుల కృతజ్ఞతలు



**,31/1/2025/ నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం :** శుక్రవారం ఉట్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్ మరియు రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నత విద్య విషయంలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ నిన్న గురువారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధి కొరకు గతంలో దాదాపు 350 పైసలు చట్టాలు వచ్చాయని ఎన్ని చట్టాలు వచ్చినా అమలుకు నోచుకోవడం లేదని ప్రభుత్వాలు మారుతున్న దివ్యాంగుల బతుకులు మారడం లేదని ఈరోజు దివ్యాంగుల అభ్యున్నతి కొరకు మా యొక్క స్థితిగతులను ఎరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నత విద్య విషయంలో నాలుగు కేటగిరీలుగా దృష్టిలోపం వినికిడి లోపం మూగ అంగవైకల్యం
ఈ విధంగా విభజించి రిజర్వేషన్ అమలు చేస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఎందుకు గాని మేము ఆనందం వ్యక్తం చేస్తున్నాము రాష్ట్రంలో దాదాపు ఏడు లక్షల 50 వేల వరకు దివ్యాంగుల విద్యార్థులు ఉన్నారు వీరి యొక్క ఉన్నత చదువుకు ఈ జీవో ఎంతగానో మేలు చేస్తుందని వారి జీవితాల్లో వెలుగు నింపుతుందని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 20న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు

**చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని**



**:- నర్సింహులపేట :**మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పనువటిగూడెం గ్రామపం చాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. న్యూడె మోక్రసీ పడమటి గ ా ం ల ో క ం ప త ాలు ఆవిష్కరణప్రభుత్వములు అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ప్రజల సమస్యలు ఒక్కటీ కూడా పరిష్కారం కాలేదు ఇచ్చిన హామీలు గ్యారంటీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని ఈ హామీల పరిష్కారం కై ఫిబ్రవరి 20న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి ఎస్ డి ఎల్ సి కార్యదర్శి చిర్ర యాకన్నపిలుపునిచ్చారు.ముఖ్య కార్యకర్తల తో,కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది దంతాలపల్లి ఎస్ డి ఎల్ సి కార్యదర్శి. చిర్ర యాకన్న మాట్లాడుతూ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చని పరిస్థితి ఈ ప్రభుత్వాలకు ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు విస్మరిస్తున్నాయని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని వారు అన్నారు ఈఇవ్వాలని, అర్హులైన వారందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లులు, పెన్షన్లు ఇవ్వాలని లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలని వారన్నారు. ఉద్యోగాలలో స్థానికులకే అవకాశం ఇవ్వాలని,ఓపెన్ కాస్ట్ లను వ్యతిరేకించాలని,సాగు చేసుకుంటున్న భూములకు రియల్ ఎస్టేట్ దందా ఆపాలని,ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని వారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కు కదలి రావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యాకక్క శ్రీమతి లక్ష్మి సుగుణమ్మ సాయిలు రమేషు మల్లమ్మఅమ్మి.తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని శ్రీ చైతన్య కళాశాల సీజ్ చేయాలి ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్



**:-రంగారెడ్డి :**రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లా డుతూ అబ్దుల్లపూర్ మెట్ మండలం కోహెడలో శ్రీ చైతన్య కళాశాల ఎలాంటి అను మతులు లేకుండా న డ ు న స్తు న్నా య ు ని అధికారులు కళ్ళు మూసుకుని ఉన్నారని ఆయన అన్నారు విద్యార్థుల వద్ద లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని జిల్లాలో డి.ఐ.ఓ ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు రంగారెడ్డి జిల్లాలో అనుమతి లేని కళాశాలలు గుర్తించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లెని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, సాయి,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా దుస్తుల పంపిణీ




**మద్దూరు, (జనవరి 31) :మద్దూరు :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నేటినుండి నుండి సోమవారం వరకు మంచిర్యాలలో జరిగే ఏడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ జట్టుకు ఆడనున్నారు. వారికి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శెట్టి నాగేందర్ క్రీడా దుస్తులు అందజేశారు.క్రీడా దుస్తులు అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత నాగేందర్ కు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటప్ప, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి అమ్మవారు ఆత్మార్పణ దినోత్సవం

**ముఖ్యఅతిథిగా అమ్మవారిని దర్శించుకున్న తాహసిల్దార్**



**31/1/2025/ నారాయ ణపేట జిల్లా :** మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాల యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్స వం ఘనంగా నిర్వహించుకున్నారు, ముఖ్య అతిథిగా మక్తల్ తహసిల్దార్ ఇల్లూరి సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు గూరచారి, పవన్ కు మార్ జోషి తాహసిల్దార్ కు శాస్త్రయుక్తంగా వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు, ఆలయ కమిటీ సభ్యులు మనసాని వెంకటేష్ తాహసిల్దార్ కు శాలువాతో సన్మానం చేశారు, ఉదయం అమ్మవారికి ఏకాంత సేవ, పంచామృత అభిషేకము, అనంతరం ఆలయ అర్చకులు గూరాచారి వాసవి మాతను అద్భుతంగా అలంకరించారు, అనంతరం ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన, విష్ణు సహస్రనామాలు, లలిత సహస్రనామాలు, అమ్మవారి పారాయణం అద్భుతంగా చదివారు, మహా మంగళ హారతి అనంతరం తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేశారు, సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ, రథోత్సవం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కట్టా సురేష్,పోర్ల వెంకటేష్, బొరిశెట్టి భాస్కర్, కట్టా శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, బొరిశెట్టి పద్మ, వడ్వాట్ సుజాత, ఆగ్లారం రేఖ, మనసాని దేవి, కట్ట ఉషారాణి, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం, యువజన సంఘం, పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చైతన్యంగా ఉండాలి



**:-మహబూబాబాద్ :**మహ బూబాబాద్ పట్టణంలోని టీపిటిఎఫ్ జిల్లా కార్యా లయం నందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) జిల్లా జనరల్ కౌన్సిల్ ని నిర్వహించుకోవడం జరిగింది. కౌన్సిల్‌కు ముందుగా పిడిఎస్యు బిగిపిడికిలి జెండాను జిల్లా నాయకులు బి దేవేందర్ ఎగురవేశారు. అనంతరం విద్యార్థి అమరవీరులకు సంతాపంగా కౌన్సిల్ సభ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. కౌన్సిల్ లో ప్రజాకవి కొమిరె సాకి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ నేటి సమాజంలో విద్యారంగన్ని పాలకులు సామాజిక బాధ్యత నుండి తప్పించి కార్పోరేట్ హస్తగతం చేశారు. కార్పొరేట్ శక్తులు వ్యాపార సరుకుగా మార్చి వ్యాపార లక్షణాలు పులుముకున్న విద్యా వ్యవస్థ కనీస మానవ విలువల్ని విద్యార్థులకు అందించడం లేదు. మార్కులు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు తీయిస్తూ మానసిక ఉల్లాసానికి విద్యార్థులను దూరం చేస్తున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే సూక్తిని మరిచి సన్మార్గంలో విద్యార్థులను నడిపించాల్సిన పాలకులు పరోక్షంగా పెడధోరణుల వైపు ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోకుండా ఉండేలా చూస్తూ విద్యార్థుల చైతన్యాన్ని నీరు కారు స్తున్నారు. అనేక అసమానలతో కూడిన నేటి సమాజంలో విద్యార్థులు సమాజ ప్రగతిని, సమాజ గత చరిత్రను అధ్యయనం చేస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తల, మహనీయుల, పోరాట వీరు లను ఆదర్శంగా తీసుకుంటూ వారి మార్గంలో పయనిస్తూ, సమాజంలో ఉన్నతులుగా ఎదాగలని, అదే సమయంలో సామాజిక పోరాటాలలో భాగస్వామ్యం అవుతు వెనుకడుగు వేయకుండా రెం డు విధాల ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కౌన్సిల్ సభలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్ కె మదార్, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, అరు ణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ పాపారావు లు ప్రసంగించారు. రాష్ట్ర నాయకులు జె గణేష్, జిల్లా నాయకులు నవీన్, ప్రకాష్, సౌజన్య, నూతన్, వినోద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ :**మణికొండ మున్సిపాలిటీ మణికొండ గ్రామానికి చెందిన జొన్నాడ శ్రీలత, పుప్పాలగూడ వాసి రేణుక లు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రులో చికిత్స చేయించుకున్నారు. వారి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి




సహాయ నిధికి ఆర్జీ పెట్టుకో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కలు ఇరువురికి 60 వేల రూపాయలు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్లులు శ్రీరాములు, సీనియర్ నాయకులు పిట్టల సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్,ఏర్పుల కుమార్,శ్రవణ్ కుమార్,విజయ్ రెడ్డి,సంపత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బకాయిలు చెల్లించాలి లేదా కాలి చేయాలి పేరుకు పోయిన హాస్టల్ భవనం విద్యుత్ బకాయిలు

**హాస్టల్ విద్యార్థులను పట్టించుకోని అధికారులు**
**భవన యజమానితో చర్చించి సమయం ఇవ్వాలని కోరిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్**



**రాజేంద్రనగర్: బండ్లగూడ జాగీర్ :**కాళీ మందిర్ వద్ద ఉన్న ఎస్సీ విద్యార్థుల వసతి గృహానికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయాని అద్దే చెల్లించి కాలిచేయాలనీ భవన యజమాని వత్తిడి తేవడంతో విద్యార్థులు టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ కు సమాచారం ఇచ్చారు.దింతో లక్ష్మినివాస్ హాస్టల్ దగ్గరికి చేరుకుని భవన యజమానితో చర్చించారు.అద్దే చెల్లించడం లేదని విద్యుత్ బిల్లు పెండింగ్ లో ఉందని పలుమార్లు చెల్లించమని చెప్పిన చెల్లించడం లేదని అందుకని కాలి చేయమన్నామని అన్నారు. యజమానితో లక్ష్మీనివాస్ మాట్లాడి గడువు ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సిడిడి అధికారితో చరవాణిలో మాట్లాడిన లక్ష్మినివాస్,విద్యార్థులను చదువుకు దూరం చేయకుండా ఇబ్బందులకు గురించేయకుండా అద్దే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు రఘు ముదిరాజ్, ఏ.సంపత్ సుధాకర్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం శక్తితో ఉద్యోగాలు సంపాదించడం గర్వించదగ్గ విషయం

**ఎక్సైజ్ శాఖ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు**

**రాజేంద్రనగర్:** స్వయం శక్తితో ఎంతో కష్టపడి ప్రభుత్వం ఉద్యోగాలను సాధించడం గర్వించదగ్గ విషయం అని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎక్సైజ్ అకాడమీని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతోపాటు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వి, అబ్కారి శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ లు ఉన్నారు.ఈ సందర్భంగా



అకాడమీ డైరెక్టర్ అజయ్ రావు ఇతర అధికారులు మంత్రి జూపల్లికి స్వాగతం పలికారు. అకాడమీ పని తీరును అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పలు వివరాలను అధికారులు మంత్రికి తెలియజేశారు. అకాడమీలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 129 మంది మహిళా ట్రైని కానిస్టేబుల్ లతో ముచ్చటించారు. శిక్షణ తరగతుల్లో చెబుతున్న పాఠాలు ఫిజికల్ ట్రైనింగ్ గురించి చర్చించారు. అకాడమీలో భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. అకాడమీకి అందుతున్న సేవలు సౌకర్యాలు శిక్షణ తరగతులు ఇతర అంశాల గురించి ట్రైనీలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకొని కష్టపడి స్వయంకృషితో ఈ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రైని కానిస్టేబుల్ లకు సూచించారు. సమాజానికి మేలు చేసేలా సేవలు అందించాలని అంకితభావంతో పనిచేయాలని కోరారు.సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ప్రధానమని, గంజాయి,డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాలు రవాణాపై అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకల నిర్వహణ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు**

**తేదీ, జనవరి 31, 2025 నిర్మల్:** జిల్లా శుక్రవారం రోజున బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు.అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ అభిలాష్ అభినవ్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం వి ఐ పి గెస్ట్ హౌస్ లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్, తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి. లిజిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలాని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు**



**తేదీ, జనవరి 31, 2025- నిర్మల్:** పట్టణంలోనే శుక్రవారం రోజున సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మూడుసార్లు హాజరు విధానం ప్రారంభించినట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. వేరే గ్రామాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా బస్సులను నడిపేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న ఐదు రోజుల లోపల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామ సభలను ఏర్పాటు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులని ఆహ్వానించాలన్నారు. ఈ గ్రామ సభలలో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను వివరించి, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధ%శీ% చేయాలనీ సూచించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని, పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తరచూ తరగతులకు గైర్హాజరయ్యే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా బడులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. ఎంఈఓ లు ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. టి శాట్, తదితర విద్య మాధ్యమాల ద్వారా విద్యార్థులకు సబ్జెక్టులలో మేలుకువలను నేర్పించాలన్నారు. త్వరలోనే మండలాలలో విషయ అవగాహన కలిగిన ఉపాధ్యాయులతో అనువైన పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం ద్వారా పరీక్షల్లో ప్రశ్నలు అడిగే విధానం, సమయ వినియోగం, పాత ప్రశ్నాపత్రాల వివరణ, పరీక్షల ఒత్తిడిని అధిగమించుట తదితర అంశాలను వివరించాలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, డి పి ఓ శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు పద్మ, సలోమి కరుణ ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం మాది

**కేసీఆర్ మాదిరి హామీలను తాము ఎగ్గొట్టం**
**సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరం**
**ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మాత్రం మారలేదు**
**మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150 వ వార్షికోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**షాద్ నగర్ జనవరి31:**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దమ్మంటే అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం షాద్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. ధనిక రాష్ట్రమంటూ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చావంటూ కేసీఆర్‌పై ఆయన నిప్పులు చెరిగారు. దమ్మంటే అసెంబ్లీలో చర్చకు రా.. అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రుణమాఫీ చేయలేదంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారని.. ఆయన అసెంబ్లీకి వస్తే అందుకు సంబంధించిన లెక్కలు సైతం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.హామీలు ఇచ్చి..

పాలమూరును సైతం కేసీఆర్ ఎండబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారని.. కానీ ఎవరూ బాధపడడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ మాదిరి హామీలను తాము ఎగ్గొట్టమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చామని గుర్తు చేశారు.రుణ మాఫీ



వడ్డిలకే సరిపోయింది.. గత ప్రభుత్వం విద్యా శాఖను సైతం నిర్వీర్యం చేసిందంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. ఆ ధనిక రాష్ట్రం తెలంగాణను కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. 2023లో తమకు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి అప్పగించారన్నారు. గత ప్రభుత్వం రూ.18 వేల కోట్లే రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇది రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. 60 రోజుల్లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరం..సోషల్ మీడియాలో తన కంటే ఎక్కువ లైక్‌లు.. వచ్చాయని కేసీఆర్ చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేంద్ర మంత్రి, సీఎంగా చేసిన వ్యక్తి.. లైక్‌లు ఎక్కువ వచ్చాయని సంబరపడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొను.. నువ్వో నేనో చూసుకుందామని కేసీఆర్‌కు స్పష్టం చేశారు. ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్‌కు.. ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయన్నారు.బీఆర్ఎస్ మారలేదు...ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మాత్రం మారలేదని చెప్పారు. అంతకుముందు రంగారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఆ క్రమంలో150 ఏళ్లు పూర్తి చేసుకొన్న మొగిలిగిద్ద జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొగిలిగిద్ద పాఠశాలకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎందరో ప్రముఖులు ఈ పాఠశాల్లో చదివారని గుర్తు చేశారు. అలాగే ఈ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ పాఠశాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి.. నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించానని చెప్పారు. మొగిలిగిద్దకు సుమారు రూ.16 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 55 రోజుల్లోనే..గత ప్రభుత్వం హయాంలో టీచర్ నియామకాలు జరగలేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. గతంలో నోటిఫికేషన్లు ఇస్తే ఏళ్ల తరబడి నియామక ప్రక్రియ జరిగేదన్నారు. కానీ తమ ప్రభుత్వం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇక గత ప్రభుత్వం యూనివర్సిటీలను సైతం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత సర్కార్.. వాటిని పునరావాస కేంద్రాలుగా మార్చారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం రాగానే వీసీలను నియమించామని.. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లకు పెంచామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యపై చేసేది ఖర్చు కాదని.. భవిష్యత్తుపై పెట్టుబడి అని సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విద్యా శాఖ తన వద్దే ఉందని.. నిత్యం పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచ లేదన్నారు. సాంకేతిక నైపుణ్యాలను పెంచాలని.. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మట్టిలో మాణిక్యాలు..దేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా.. బంగారు పతకం సాధించలేదని.. కానీ దక్షిణకొరియాలో కోటి మంది ఉన్నా 32 బంగారు పతకాలు సాధించిందని గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలతోపాటు నగదు ప్రోత్సహకాలు సైతం ఇస్తున్నామన్నారు.

గతంలో సమాజ సమస్యలను సైతం.. యూనివర్సిటీ విద్యార్థులు పరిష్కరించేవారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం యూనివర్సిటీలు తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను సైతం బలోపేతం చేస్తున్నామని స్పష్టం చేశారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏదైనా లోపాలుంటే సవరించుకుని తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి
## కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదు

**ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ సంద్రగుడెం గుత్తి కోయలకు నోటు పుస్తకాలు పంపిణీ**



**ములుగు జిల్లా, ఏటూరు నాగారం మండలం. జనవరి 31 :**విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం మండలంలోని సంద్రగూడెం గుత్తి కోయ గుంపును సందర్శించారు. గుత్తి కోయ గూడెంలో విద్యాభ్యసిస్తున్న పిల్లలకు నోట్ పుస్తకాలు. పెన్నులు. తిను బండారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ చదువు అనేది ఒక నిచ్చెన లాంటిది మనం ఎంత చదివి ముందుకు వెళుతుంటే అంత పైకి మనల్ని తీసుకెళ్తుంది. నువ్వు చదివే ప్రతి పుస్తకం నీకు ఏదో ఒకటి నేర్పిస్తూనే ఉంటుంది. దాన్ని నువ్వు గ్రహించినప్పుడే ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కగలవు. గూడెంలో పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, చదువుకోవడం వల్ల కలిగే లాభాలు. గౌరవ – మర్యాదలు,చదువు ప్రాముఖ్యతను గుత్తి కోయ పిల్లలకు, గుత్తి కోయలకు క్షుణ్ణంగా వివరించారు.గూడెంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని పోలీస్ శాఖ తరపున సమస్యలపరిష్కారాని కి కృషి చేస్తామని అన్నారు. గూడెంలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్,సిఆర్పిఎఫ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన హన్మకొండ బార్ అసోసియేషన్ సెక్రెటరీ అడ్వకేట్ లాడే రమేష్



**వరంగల్ జిల్లా: 31 జనవరి**
హన్మకొండ జిల్లాలోని కోర్టు ప్రాంగణ ంలో శుక్రవారం దుర్గమాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన హన్మకొండ బార్ అసోసియేషన్ సెక్రటరీ లాడే రమేష్ అడ్వకేట్.వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల న్యాయవాదులకు ఆరోగ్య, అష్టైశ్వర్యాలు అమ్మవారు కల్పించాలని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి వేడుకున్నారు.అనంతరం న్యాయవాదులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కోర్టు ప్రాంగణంలోని న్యాయ వాదులు మరియు ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో చెట్టబోయిన విద్యాసాగర్ అడ్వకేట్, శ్రీపతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 క్యాలెండర్ ఆవిష్కరించిన వరంగల్, హన్మకొండ బార్ అసోసియేషన్ సభ్యులు



**వరంగల్ జిల్లా: 31 జనవరి** హన్మకొండ జిల్లాలోని కోర్ట్ ప్రాంగణంలో శుక్రవారం వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ టి.జీవన్ గౌడ్, హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ సెక్రటరీ అడ్వకేట్ లాడే రమేష్ సమాచార హక్కు రక్షణ చట్టం–2005 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార హక్కు రక్షణ చట్టం–2005 రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చిలువేరు కర్ణాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ చెట్టబొయిన విద్యాసాగర్ అడ్వకేట్ మరియు న్యాయవాదులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్ మాట్లాడుతూ: ప్రతి ఒక్కరూ సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి వజ్రాయుధమని తెలిపారు. అలాగే హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ సెక్రెటరీ అడ్వకేట్ లాడే రమేష్ మాట్లాడుతూ: సమాచార హక్కు చట్టం–2005 ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధిగా నిలిచి ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తుందని,
సొసైటీ ఎంతోమంది పౌరులకు సహ చట్టాలపై అవగాహన కల్పిస్తూ అవినీతి నిర్మూలనలో నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం–2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్, వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ సుధాకర్, హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, నర్సంపేట అధ్యక్షులు విజేందర్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, పరకాల డివిజన్ అధ్యక్షులు అనిల్, ఆత్మకూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిని ఢీకొని ఒకరి పరిస్థితి విషమం



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా :జనవరి 31,**
కాగజ్నగర్ ప్రధాన రహదారి ఇస్గం శివాలయం సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇస్గం విలేజ్ నెంబర్ 1 చెందిన ఆదిత్య మండల్(31) ద్విచక్ర వాహనంతో వస్తున్న క్రమంలో శివాలయం మూలమలుపు వద్ద ఉన్న బ్రిడ్జిని ఢీకొని అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. గమనించిన స్థానికులు కాగజ్నగర్ హాస్పిటల్ కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించారు. స్థానికులు తెలిపిన ప్రకారం కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రైస్ మిల్లర్స్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలి

**పని గంటలు పెంచితే కార్మికుల పోరాటాలు తప్పదు శీతల రోషపతి టియన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**హుజూర్నగర్ : జనవరి 31,** :8 గంటల పని విధానం సాధించి 25 సంవత్సరాలు పైగా అవుతుంది సుమారు 250 నుంచి 300 మందిరి కార్మికులు పోరాటానికి సుదీర్ఘంగా 54 రోజులు వేతనం పోగొట్టుకొని సాధించుకున్న 8 గంటలపని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానం అమలు కోసం కార్మిక సంఘాల మధ్య ఘర్షణ సృష్టించి కార్మికలలో ఐక్యత లేకుండా చేయాలని యాజమాన్యం చూడటం సరైనది కాదని, కార్మికులందరూ ప్రతి అంశాన్ని గమనిస్తున్నారని కార్మికుల శ్రమను దోపిడీ చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని తగిన మూలం యాజమాన్యం చెల్లించుకోక తప్పదని టిఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు గత పోరాటాలను గుర్తు చేశారు.హుజూర్నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్సులు ఈరోజు ది, 31జనవరి2025 జాయింట్ చర్చలు నాలుగు కార్మిక సంఘాలు మరియు యాజమాన్యంతో చర్చలు జరిగినాయి చర్చల్లో ప్రధానంగా 8 గంటల పని విధానం సవరించి 12 గంటల పని విధానం అమలు చేయాలని యాజమాన్యం చర్చ పెట్టడం సరైనది కాదని పాత సంప్రదాయం ప్రకారం కార్మికులు వేతన ఆల్వేన్సులు పెంచాలని, గత 25 సంవత్సరాలుగా లేని నిబంధనలు ఇప్పుడు యజమాని ప్రవేశపెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. వేతనాలు పెంచాల్సిన విషయం పక్కనపెట్టి కార్మిక సంఘాలను విభజించి పాలించాలని చూడటం సరైనది కాదని మీ యూనియన్ కింద ఎంత మంది కార్మికులు ఉన్నారు లిస్టు కావాలని కొత్తగా అడగటం రిజిస్టర్ ఉన్న యూనియన్ అని అడగటం మంచిది కాదని అలాగే మీ మిల్లులో ఎంత మంది పార్టనర్లు ఉన్నారు వారు వాటా ఎంత లిస్ట్ రాసిస్తారా అని కార్మికులు అడుగుతున్నారని రోషపతి తెలిపారు. కొత్త పద్ధతులు వద్దు పాత సంప్రదాయాల ప్రకారం చర్చలు ముగించాలని అన్నారు. నేడు జరగాల్సిన చర్చలు వాయిదా పడ్డాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు అప్పారావు ఓరుగంటి నాగేశ్వరరావు శ్రీనివాస్ గ్రంధి ప్రమోద్ శ్రావణ్ నాలుగు కార్మిక సంఘాల ప్రతినిధులతో పాటు టి యన్ టి యు సి రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండె బోయిన ఎంకన్న యాదవ్ ప్రధాన కార్యదర్శి కంకణాల రామయ్య శాసనాల శ్రీను కోటయ్య బైరు యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## 10లీటర్లు గుడుంబా పట్టివేత
### ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 31**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం లోని రంగాపూర్ క్రాస్ రోడ్ వద్ద ముందస్తు సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా లంబాడి కూడా గ్రామానికి చెందిన, కుసోట్ మంజి అనే వ్యక్తి లంబడి గూడెం నుండి బెజ్జూరుకు అతని మోటార్ సైకిల్ పై,పది లీటర్ల గుడుంబా తరలిస్తుండగా ఎస్సై ప్రవీణ్ కుమార్ పట్టుకొన్నారు పది లీటర్ల గుడుంబా, మోటార్ సైకిల్ ను స్వాధీన ంచేసుకొనిఅతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నా టెన్త్ ఇంటర్ మెమో పోయింది దొరికిన వారు సమాచారం ఇవ్వండి

**మచ్చ శ్రీలత డాక్టరఫ్ గుర్వయ్య**



**(గరిడేపల్లి జనవరి 31** :గరిడేపల్లి మండలంలోని కోదండరాంపురం గ్రామానికి చెందిన మచ్చ శ్రీలత తండ్రి మచ్చ గురవయ్య అనూ నేనూ కోదండరాంపురం గ్రామానికి చెందిన నేనూ గురువారం రోజున కోదండరాంపురం నుండి గరిడేపల్లి వెళ్ళి వస్తున్న సమయంలో నాయొక్క పదవతరగతి ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమోలు జారీ ఎక్కడో పడిపోయాయి కనుక ఇట్టి నా టెన్త్ ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమోలు దొరికిన వాళ్లు ఈ 63054 32359 ఫోన్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని అందుకు తగిన ప్రోత్సాహం అందించ బడుతుంది అని ఆమె పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల స్థాయి టాలెంట్ టెస్ట్

**-విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలి: ఎంఈఓ సరళ**



**చెన్నారావుపేట: 31 జనవరి :**వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ నిర్వహి ంచారు. ఎస్.సి. ఈ.ఆర్.టి రాష్ట్ర విద్యాశాఖ మరియు ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్.పి.ఎస్.టి) ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ఫోరం మండల ఇన్చార్జి ఆర్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్న టాలెంట్ టెస్ట్ లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెలిదె ఆకాష్, రెడ్డబోయిన ఆమని, కల్లెపు శ్రీజ మొదటి మూడు స్థానాలు పొందినట్లు, వీరికి గైడ్ టీచర్ గా వ్యవహరించిన బాలాజీరావును, విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ మాట్లాడుతూ: విద్యార్థులు టాలెంట్ టెస్టుల ద్వారా తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని, పోటీ పరీక్షల యుగంలో టాలెంట్ టెస్టులు రాయడం ద్వారా విద్యార్థులు పరీక్షలను ఎదుర్కోవడంలో తగిన సన్నద్ధత పొందుతారని తెలిపారు.విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని నూతన ఆవిష్క రణల వైపు దృష్టిసారించాలన్నారు.ఫోరం చెన్నారావుపేట మండలం ఇంచార్జ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన వారికి ఫిబ్రవరి మొదటి వారంలో జిల్లా స్థాయి టాలెంట్ నిర్వహిస్తారని తెలి పారు.జిల్లాలో ఎంపికైన వారికి ఫిబ్రవరి 2వ వారంలో రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రజిత, బిక్షపతి, సుభాష్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తేనెపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయానికి భూమి పూజ



**గుర్రంపోడు : జనవరి 31**
:గుర్రంపోడు మండలం తేనేపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు తడకమల్ల నర్సమ్మ – వీరయ్య ల జ్ఞాపకార్థంగా వారి కుమారులు – కోడళ్ళు తడకమల్ల మదనే శ్వర్ జయంతి, మహేందర్ పద్మ, శుక్రవారం నాడు తేనెపల్లిలో కనక దుర్గమ్మ గుడి నిర్మాణానికి ప్రత్యేక పూజలు చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కనకదుర్గమ్మ అమ్మవారి కరుణ – కటాక్షాలు ఎల్లవేళలా తేనెపల్లి గ్రామస్తులకు ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీజ స్కూల్, విద్యార్థుల తో క్యాంపెనింగ్ చేయిస్తున్న వైనం క్యాంపెనింగ్ చేపిస్తూ రోడ్లపై నృత్యాలు చేపిస్తున్నారని తల్లిదండ్రుల ఆవేదన




**ఖమ్మం జిల్లా,చింతకాని : జనవరి 31**
: ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం వద్ద నిర్వహించి నటువంటి శ్రీజ ఇంటర్నేషనల్ స్కూల్ యాజ మాన్యంపై తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. తమ పిల్లల్ని పాఠశాలకు విద్య నేర్చుకోవడం కొరకు పంపుతూ,వేలకు వేలు ఫీజులు కట్టి విద్య కోసం పంపుతుంటే పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం, వాళ్ళకి కావాల్సిన అడ్మిషన్ల కొరకు తమ పిల్లల్ని బస్సులో తీసుకెళ్లి రోడ్లమీద క్యాంపెయినింగ్ చేస్తూ, తమ పిల్లల జీవితాన్ని ఆగం చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదే విధంగా పిల్లల్ని చేకూర్చుకొని అడ్మిషన్ తీసుకున్న తర్వాత నోట్ బుక్స్ తీసుకోవాలి, టెక్స్ట్ బుక్స్ తీసుకోవాలి అదేవిధంగా యూనిఫామ్ కంపల్సరిగా ఉండాలని చెప్పేసి, ఇప్పుడు ఉన్న పిల్లలపై స్కూల్ ఫీజు కట్టలేదని స్కూల్ బస్సు ఎక్కించుకోకపోవడం తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు . ఈ ఘటనపై చింతకాని ఎంఈఓ తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాలుగు లేబర్ కోడ్లలను తక్షణమే ఉపసంహరించుకోవాలి



**వరంగల్ జిల్లా: జనవరి. 31.:** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ వరంగల్ కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం సాగర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి,ఏఐటియుసి జిల్లా కార్యదర్శిగన్నార రమేష్, ఏఐసిటియు రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంతో పోరాటం చేసి, ప్రాణాలు అర్పించి, కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పెట్టుబడిదారులకు, యజమాన్లకు అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చి,యావత్ కార్మిక వర్గాన్ని పొట్టల మీద కొట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందన్నారు.ఈ పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకొని, కార్మికులకు అనుకూలంగా బడ్జెట్ను కేటాయించాలని అన్నారు.లేనిచో ఫిబ్రవరి 5న పెద్ద ఎత్తున కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం వరంగల్ జిల్లాలో నిరసన కార్యక్రమాలు, ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. కార్మిక వర్గం నిరసన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంకటి శ్యాము,సుధాకర్, సదానందం,మురళి, మద్దూరి రవీందర్,రాజ్ కుమార్,గోపాల్. తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉపాధ్యాయుడిగా చింతగడ ఆనందరావు సేవలు మరువలేనివి



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జనవరి 31 :**
గడిచిన 35 ఏళ్లలో తన సర్వీస్ లో నిర్మల్ లో ప్రారంభించి బద్మాయకవలస పాఠశాలలో పదవి విరమణ చేశారు. స్వతహా సేవా తత్పరత కలిగిన వ్యక్తిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నందమూరి వీరాభిమానిగా సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారు.
చదువు చెప్పిన ప్రతి చోట మా మంచి మాస్టారు అంటూ మృదుస్వభావిగా విద్యార్థుల అభిమానాన్ని చుట్టుపక్కల ప్రజల అభిమానాన్ని సంపాదించిన శాంతిమూర్తి... మొహంలో చెరగని చిరునవ్వు ఆయనకు ఆభరణం అనడం అతిశ యోక్తి కాదు. తన శాస జీవితం సమావేశం అంకితం చేస్తానని ఆర్టిఐ నిఘా న్యూస్ కు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు వాయిదాల పర్వం




**గార్ల :జనవరి 31,** :అర్హులైనటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం నేటికీ ఆన్లైన్ చేయకపోవడం సోష నియమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జడ సత్యనారాయణ అన్నారు అనేక సర్వేలు చేసిన ప్రభుత్వం జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభల ద్వారా నాలుగు పథకాలను అమలు చేస్తామని వాగ్దానం చేశారని 26వ తారీఖున అర్హులైనటువంటి వారికి ఇండ్లు, రేషన్ కార్డులు, ఉపాధి కూలీలకు ఆత్మీయ భరోసా, రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పినటువంటి పాలకులు, అధికారులు నేటికీ అమలు చేయలేదని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సభలు జరిపారని ప్రజల్ని మభ్యపెట్టడానికి ఈ ఎత్తుగడని, అప్లికేషన్స్ ప్రజా పాలనలో పెట్టుకొనివారు పెట్టుకోవచ్చని వారిది ఆన్లైన్ చేస్తామని చెప్పి నేటికీ ఆన్లైన్ చేయలేదని, అధికారులకు మొరపెట్టుకున్న నిరంతర ప్రక్రియ అని అధికారులు దాటవేస్తున్నారని ఇప్పటికే ఎండిఓ కార్యాలయంలో దరఖాస్తుల వెల్లువ కొనసాగుతుందని అన్నారు. మండలంలో ఒక గ్రామానికి ఊరికి ఒక అయిదారు ఇండ్లు మాత్రమే ఇచ్చేటట్టు సమాలోచనలు జరుగుతున్నాయని అర్హులైనటువంటి వారందరికీ ఇచ్చే పరిస్థితి లేదని మరోవైపు ఎమ్మెల్సీ కోడ్ వలన మార్చి వరకు వచ్చే పరిస్థితి లేదన్నారు. మండలానికి ఎన్ని ఇండ్లు ప్రభుత్వం కేటాయించింది ఎంతమంది అర్హులు అప్లికేషన్స్ ఎంతమంది ఇచ్చారు ఎంతమందికి ఆన్లైన్ చేశారు అనే విషయాలు ప్రజల ముందు ఉంచాలని, నాలుగు పథకాలు అర్హులైనటువంటి ప్రజలకు ఇవ్వకుంటే ఉద్యమాన్ని త్రీవతరం చేస్తామని జడ సత్యనారాయణ అన్నారు.

# గద్దర్ కు కొవ్వొత్తులతో నివాళి



**ఓదెల : జనవరి 31 :**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లిలో, తెలంగాణ ఉద్యమకారుడు ,విప్లవ కవి, ప్రజా గద్దర్ 77 వ జయంతి సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఘనంగా కొవ్వొత్తులు వెలిగించి, నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల, ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి గద్దర్ కి పద్మశ్రీ అవార్డు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం గద్దర్ విశేష కృషి చేశారని చెప్పారు.ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఆయన పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని మరో స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా గద్దర్ లో జోష్ తగ్గలేదన్నారు.ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పరితపించేవారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంతాల సమ్మిరెడ్డి , ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి , వేయిగండ్ల తిరుపతి , చర్లపల్లి సురేష్ , మేకల శ్రీనివాస్ , మాచర్ల రవీందర్ గౌడ్ , పలకల నరసింహారెడ్డి , పలకల రత్నాకర్ రెడ్డి , ఉడుత రాజయ్య , రాగిడి విలాస్ రెడ్డి , వంగల రాజిరెడ్డి , వేయిగండ్ల మహేష్ , సమ్మయ్య , పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాలూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి ప్రత్యేక కైంకర్యములు



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, జనవరి 31,**స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణ మాఘమాస శుద్ధ విదియ శుక్రవారం సాలూరు టౌన్ లో అతి సుందరంగా పునర్నిర్మించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కైంకర్యములు నిర్వహించారు. అమ్మవారికి బంగారు చీర అలంకరించారు. మండవిల్లి సాంబశివరావు, నాగమణి దంపతులు రాపాక నాగసాయి, పద్మ కుమారి దంపతులు, ఇందుపూరి నారాయణరావు ,జయలక్ష్మి దంపతులు హెూమాలో పాల్గొన్నారు. పలు హెూమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదకర మలుపుల వద్ద తీసుకోవలసిన చర్యలపై అవగాహన

# జిల్లా రవాణా శాఖాధికారి ఎ.వరప్రసాద్



**పార్వతీపురం: జనవరి 31,**
పార్వతి పురం జిల్లాలోని పలు ప్రాంతాల్లోని ప్రమాదకర మలుపుల వద్ద తీసుకో వలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియ మాలపై వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించినట్లు జిల్లా రవాణా శాఖాధికారి ఎ.వర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. ప్రమాదకర మలుపుల వద్ద ద్విచక్ర, నాలుగు చక్రాల, భారీ, అతిభారీ వాహనాల వలన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని కూనేరు – రామ భద్రపురం రోడ్డులో మరిపి వలస, అర్తం, కోటిపం 2, గంగరేగివలస, గుమడ, కొమరాడ వద్ద గల 7వ ప్రమాదకర మలుపు వద్ద సహాయ ఇంధన శకట తనిఖీదారు, పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీ నిర్వహించి, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా కురుపాం మండలం తోటపల్లి –గునుపురం రోడ్డులో జట్టు ఆశ్రమం దగ్గర, గిజబ మరియు పూతికవలస దగ్గర 3వ ప్రమాదకర మలుపు వద్ద సహాయ ఇంధన శకట తనిఖీదారు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా తనిఖీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ఇంధన శకట తనిఖీదారు జి.సత్య నారాయణ, కురుపాం, గరుగుబిల్లి, కొమరాడ, సీతానగరం ఎస్ఐలు నారాయణ, రమేష్ నాయుడు,నీలకంఠం, రాజేష్ కుమార్, ఆర్ అండ్ బి ఏఈఈలు రాజేందర్ కుమార్, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

## నోపా జిల్లా ఉపాధ్యక్షులు జంపాల వెంకన్న

**గార్ల :జనవరి 31** :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటినప్పటికి కనీసం ఇప్పటివరకు నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండానే ప్రజా పాలన ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ఊదరగొడుతుందని నాయీ బ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జంపాల వెంకన్న తీవ్రంగా విమర్శించారు.శు క్రవారం గార్ల మండల కేంద్రంలోని నాయీ బ్రాహ్మణ్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్య



మంలో షాపులు బంద్ పెట్టి పోరాటం చేసి మా తెలంగాణ మాకు కావాలని సాధించుకున్న నాయి బ్రాహ్మణులు గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎంతో వెనుకబాటుకు గురయ్యారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి నాయి బ్రాహ్మణులు ఆదుకోవాలని, 50 సంవత్సరాలు దాటిన నాయీ బ్రాహ్మణులకు ఐదువేల పింఛన్ కేటాయించాలని, రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏర్పాటు అవుతున్న కార్పొరేట్ సెలూన్ షాప్ ఏర్పాటు అనుమతిని తక్షణమే రద్దు చేసి నాయి బ్రాహ్మణ వృత్తి నాయీ బ్రాహ్మణులే చేయాలని జీవో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.
పెండింగ్ లో ఉన్న విద్యుత్ బకాయిల వల్ల నాయి బ్రాహ్మణులు ఎంతో ఆవేదన గురవుతున్నారని, వాటిని వెంటనే చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే నాయి బ్రాహ్మణులు అంతా ఏకమై త్వరలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మేడేపల్లి దుర్గా ప్రసాద్, జంపాల సతీష్, మేడేపల్లి సైదులు, నిడిగొండ సాంబ, దూదిపాల ఉమేష్, జంపాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 10 క్వింటాళ్ల ఎండు మిర్చి దగ్ధం



**గుర్రంపోడు : జనవరి 31**
:గుర్రంపోడు మండలం కాల్వపల్లికి చెందిన కౌలు రైతు బాతుక మల్లేష్ కి చెందిన 10 క్వింటాళ్ల ఎండు మిర్చి కళ్ళంలోనే కాలి బూడిద అయ్యాయి వివరాల్లోకి వెళ్తే బాతుక మల్లేష్ అనే రైతు తన ఊర్లోనే మూడెకరాలు కౌలుకు తీస్కొని మిర్చి తోట సాగు చేసి,సుమారు 15 క్వింటాల్ల మిర్చిని కళ్ళంలో ఎండబెట్టాడు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో పక్క చేనుకు చెందిన రైతు ఫోన్ చేసి మిర్చి మంటల్లో కాలి పోతుందని రైతు మల్లేష్ కి సమాచారం ఇవ్వగా గ్రామస్తులతో కలిసి వెళ్ళి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా, 5క్వింటాళ్ల మిర్చిని మంటల నుండి కాపాడగా, సుమారు 10 క్వింటాళ్ల మిర్చి అగ్నికి ఆహుతి అయింది.దీంతో రైతు పోలీసులకు పిర్యాదు చేశారు. తనకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని రైతు వేడుకుంటున్నాడు.

# ఇన్సూరెన్స్ లేకపోతే నో పెట్రోల్, డీజిల్, ఫాస్టాగ్



**ఢిల్లీ : జనవరి 31,** ఇన్సూరెన్స్ లేకపోతే నో పెట్రోల్, డీజిల్, ఫాస్టాగ్! కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురానుంది. అన్ని వాహనాలకు థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి చేసింది. బీమా లేకపోతే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయలేరు. ఫాస్టాగ్ కోసం కూడా ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు చూపించాల్సి ఉంటుంది. కొత్త నిబంధనల ప్రకారం బీమా లేకుండా వాహనం నడుపుతూ మొదటిసారి పట్టుబడితే రూ.2,000 జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష, రెండోసారి పట్టుబడితే రూ.4,000 వరకు జరిమానా ఉంటుంది.

# జిల్లా బీజేపీ అధ్యక్షుల ఎన్నికకు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :జనవరి 31, :**
జిల్లా బీజేపీ అధ్యక్షుల ఎన్నికకు గ్రీన్ సిగ్నల్.తెలంగాణలోని బీజేపీ నాయకులకు ఆ పార్టీ అధిష్టానం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని 27 జిల్లాల బీజేపీ అధ్యక్షుల ఎన్నికకు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీజేపీ జిల్లా అధ్యక్షుల ఎంపికపై సునీల్ బన్సల్, అరవింద్ మీనన్, కిషన్‌రెడ్డి, రిటర్నింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసింది. శనివారం నామినేషన్ల స్వీకరణ, ఆదివారం జిల్లా అధ్యక్షుల ప్రకటన చేయనున్నట్లు ప్రకటించింది.

# రోటరీ క్లబ్, హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం



**హన్మకొండ జిల్లా: 31 జనవరి**
హన్మకొండ జిల్లా,కాజీపేట్ మండలం, బట్టుపల్లి గ్రామంలో రోటరీ క్లబ్ అఫ్ హన్మకొండ మరియు హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహి ంచారు.రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షారు ప్రభాకర్ మాట్లాడుతూ: సరైన పోషకాహారం తీసుకోకపోవడం, పని ఒత్తిడి, ఆలసట, మానసిక సమస్యల కారణంగా మహిళలను ఇటీవల కాలంలో అనేక ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయని, ప్రధానంగా గైనిక్ సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారని, స్త్రీలలో వచ్చే గైనిక్ సమస్యలు బట్టి టెస్టులు చేయించుకోవాలనీ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గైనకాలజిస్ట్ మేడం అమితా అల్లోజు మాట్లాడుతూ: గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పంచడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా జనవరి మాసాన్ని గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నారని,మహిళల్లో క్యాన్సర్ అనగానే ముందుగా గుర్తొచ్చేది రొమ్ము క్యాన్సరే. ఆ తర్వాత సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్). నిజానికి, గర్భాశయ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్ హెచ్ ఓ) గుర్తించింది. ఇక మన దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 ఏళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోందని, ఎక్కువ ఈ వైరస్‌ను గుర్తించి నివారించకపోతే ఇది గర్భాశయ క్యాన్సర్‌కు దారి తీస్తుందని, అదే సరైన సమయంలో దీన్ని గుర్తిస్తే గర్భాశయ క్యాన్సర్‌ను సులభంగా నివారించవచ్చునని మహిళలందరికీ అవగాహన కల్పించి, ఉచితంగా టెస్టులు, మందులు అందించారు.ఈ కార్యక్రమానికి స్వామి, సదానందనం, రోటరీ క్లబ్ సభ్యులు మాదాల సతీష్, చారి, వేణు, కుమార్, కార్తీక్, సతీష్, విజయలక్ష్మి, జ్యోతి, శ్రీలత, శృతి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

## డిప్యూటీ తహసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో సత్యనారాయణ



**సిర్పూర్ టౌన్:జనవరి 31,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కబీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆర్టిఐ లైవ్ న్యూస్, సమాచార హక్కు రక్షణ చట్టం-2005, ఆర్టిఐనిఘా న్యూస్ కృలెండర్ల ఆవిష్కరణ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లాఖాన్, ప్రచారకార్యదర్శి నీరటి శ్రీధర్,రిపోర్టర్లు కబీర్ అహ్మద్, డోంగ్రి రవీందర్ లతో కలసి డిప్యూటీ తాహసిల్దార్ బక్కయ్య,ఎంపీడీవో సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించిన అనంతరం,డిప్యూటీ తహసిల్దార్ బక్క య్య,ఎంపీడీవో సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అందులో భాగంగానే సమాచార హక్కు రక్షణ చట్టం-2005, ప్రతినిధులు,ఆర్టిఐ లైవ్ న్యూస్,ఆర్టిఐ నిఘా న్యూస్ జర్నలిస్టులు నిస్వార్థంగా పారదర్శకతతో జవాబు దారీతనంతో తమ%జ%కార్యకలాపాలను కర్తవ్యంగా భావించి నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యవారధిగా ఉంటూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ప్రభుత్వ అధికారులతో మమేకమై ఎన్నో సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్య ఎంపీడీవో సత్యనారాయణ,జర్నలిస్టులు రిజ్వాన్ ఉల్లా ఖాన్,నీరటి శ్రీధర్, సమాచార హక్కు రక్షణ చట్టం-జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ కబీర్ అహ్మద్,డోంగ్రి రవీందర్,తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై మళ్లీ చెత్త డబ్బాలు.. జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం




**హైదరాబాద్** :గ్రేటర్ హైదరాబాద్‌లో చెత్త సమస్య జఠిలంగా మారింది. గార్బేజ్ ఫ్రీ సిటీనే లక్ష్యమని జీహెచ్ఎంసీ చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు విరుద్ధంగా పరిస్థితులు కనబడుతున్నాయి. ఎక్కడ చూసినా పేరుకుపోయిన చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారుల నుంచి గల్లీ రోడ్ల దాకా చెత్త పేరుకుపోతున్నది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. తరచూ చెత్త వేసే ప్రాంతాలు (గార్బేజి వనరేబుల్ పాయింట్లు/జీవీపీ)లో చెత్త లేకుండా చేసేందుకు మళ్లీ తెరపైకి బిన్లు (చెత్త డబ్బాలు)ను జీహెచ్ఎంసీ అందుబాటులోకి తీసుకొచ్చింది.ఆరు జోన్ల పరిధిలో 477 జీవీపీ పాయింట్లను గుర్తించి 931 బిన్లు ఏర్పాటు చేస్తూ కమిషనర్ ఇలంబర్తి నిర్ణయం తీసుకున్నారు. ఒక్కొక్కటి 1100 లీటర్ల సామర్థ్యం ఉన్న బిన్లను జీవీపీ సెంటర్ల వద్ద ఏర్పాటు చేయనున్నారు. అడ్వాన్స్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఆర్ఎఫ్ఐడీ విధానంలో ఈ డస్ట్‌బిన్‌ల పర్యవేక్షణ జరగనుంది. బిన్లలో 70 శాతం చెత్త పడగానే ఆర్ఎఫ్ఐడీ సెన్సార్ ద్వారా ఆ రూట్‌లో ఉన్న స్వచ్ఛ వాహనం (చెత్త లిఫ్టింగ్ చేసే వాహనం) అలర్ట్ చేస్తుంది. దీంతో అటుగా వెళ్లే వాహనంలో ఈ బిన్లలో చెత్తను క్లియర్ చేయనున్నారు. తద్వారా గతంలో మాదిరిగా జీవీపీ పాయింట్ల వద్ద కుక్కలు, పశువులు చిందర వందర చేసే అవకాశాలు ఉండవని అధికారులు చెబుతున్నారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి భ్రమరాంబిక స్వామి అమ్మవార్లకు ఊయల సేవ..!



**శ్రీశైలం** :లోకకల్యాణం కోసం శ్రీశైలం దేవస్థానం శుక్రవారం సాయంత్రం స్వామి అమ్మ వార్లకు ఊయల సేవను నిర్వహించారు. ప్రతి శు క్రవారం, పౌర్ణమి, మూలా నక్షత్రం రోజుల్లో స్వామి అమ్మవార్లకు ఊయలసేవ జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పం పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించారు. చివరగా ఊయ లసేవ నిర్వహించారు. ఊయల సేవ సందర్భంగా స్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాల ంకరణ, పుష్పార్చన జరిపించారు. పుష్పాలంకరణకు పలు పుష్పాలు వినియోగించారు.శ్రీశైల దేవస్థానానికి 22 రోజుల్లో రూ. 2,59,68,400 నగదు హుండీ ద్వారా ఆదాయం లభించింది. 2025 జనవరి తొమ్మిదో తేదీ నుంచి 30 వరకూ వచ్చిన హుండీ కానుకలను శుక్రవారం లెక్కించారు. ఈ నగదుతో పాటు 64. 200 గ్రాముల బంగారం,లభించాయి.

# పుణెలోనే పూర్తి చేస్తారా?



పుణె: వరుస విజయాల జోరులో టీమిండియా మూడో టీ20లోనే సిరీసను ముగిస్తుందని అంతా భావించారు. కానీ ఇంగ్లండ్ ఆల్‌రౌండ్‌షోతో చెలరేగి ఆతిథ్య జట్టుకు బ్రేక్ వేసింది. పటిష్ట బ్యాటింగ్ లైనప్ కలిగిన భారత్‌ను పర్యాటక బౌలర్లు కట్టడి చేయగలిగారు. ఇప్పుడు ఇరు జట్ల మధ్య శుక్రవారం నాలుగో టీ20 పుణెలో జరగనుంది. భారత్ ఈ మ్యాచ్‌లో నెగ్గితే సిరీస్ వశమవుతుంది. అటు మరోసారి ప్రత్యర్థిని దెబ్బతీసి సిరీస్ ఫలితాన్ని ఆఖరి మ్యాచ్‌కు తీసుకెళ్లాలని బట్లర్ సేన కృత నిశ్చయంతో ఉంది. శాంసన్‌పై ఒత్తిడిచివరి మూడు టీ20ల్లోనూ భారత బౌలర్లు ఇంగ్లండ్ భారీ స్కోర్లను అడ్డుకోగలుగుతున్నారు. కానీ రాజ్‌కోట్‌లో బ్యాటింగ్ వైఫల్యం దెబ్బతీసింది. స్పిన్నర్ వరుణ్ ఐదు వికెట్లతో అండగా నిలిచినా ప్రయోజనం లేకపోయింది. భారత్ ఛేదనలో మంచు ప్రభావం లేకపోవడంతో ఇంగ్లండ్ బౌలర్లు బంతిపై పట్టు సాధించారు. ఇక ఓపెనర్ శాంసన్‌ను షార్ట్ పిచ్ బంతుల బలహీనత వెంటాడుతోంది. ఈ సిరీసకు ముందు భీకర ఫామ్‌లో ఉన్నా.. తాజా సిరీసలో వరుసగా 26, 5, 3 రన్స్‌తో నిరాశపరిచాడు. అలాగే రింకూ సింగ్ అందుబాటులో ఉండడంతో ధ్రువ్ జురెల్‌పై వేటు పడవచ్చు. కెప్టెన్ సూర్యకుమార్ క్రీజులో కుదురుకోవాల్సి ఉంది. నేటి కీలక మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే అవకాశం లేకపోలేదు. ఒకవేళ నేటి మ్యాచ్‌లో మహ్మద్ షమితో పాటు అర్ష్‌దీపను కూడా ఆడించాలనుకుంటే సుందర్‌ను తప్పించవచ్చు. అదే జోరు చూపాలని..కీలక సమయంలో బ్యాటర్లు ఫామ్‌లోకి రావడంతో మూడో టీ20లో ఇంగ్లండ్ విజయం సాధించగలిగింది. ఓపెనర్ డకెట్, లివింగ్‌స్టోన్ తుఫాన్ ఇన్నింగ్స్ భారత్ ఆశలను వమ్ము చేసింది. బౌలింగ్‌లో స్పిన్నర్ ఆదిల్ రషీద్ భారత బ్యాటర్లకు ముకుతాడు వేయడంలో ముందుంటున్నాడు. ఏదేమైనా రెండు విభాగాల్లోనూ మరోసారి రాణించి పుణెలో గెలిచి తీరాలన్న కసితో ఇంగ్లండ్ ఉంది. తుది జట్లు (అంచనా): భారత్: శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్, సుందర్/అర్ష్‌దీప్, బిష్ణోయ్, షమి, వరుణ్ చక్రవర్తి. ఇంగ్లండ్: సాల్ట్, డకెట్, బట్లర్ (కెప్టెన్),
బ్రూక్, లివింగ్‌స్టోన్, స్మిత్, ఒవర్టన్, కార్స్, ఆర్చర్, ఉడ్, రషీద్.
పిచ్: ఎంసీఏ స్టేడియం సహజంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంటుంది. అయితే ఆరంభంలో పేసర్లు కూడా ప్రభావం చూపవచ్చు. తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 166గా ఉంది. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ తీసుకునే అవకాశం ఉంది.

# భార్య మాటలకు అశ్విన్ షాక్.. అతడ్ని ప్రేమిస్తున్నావా అని అడగడంతో..

భారత స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ ఇప్పుడు ఇంటిపట్టునే ఎక్కువగా ఉంటున్నాడు. ఇటీవలే ప్రొఫెషనల్ క్రికెట్‌కు అతడు రిటైర్మెంట్ ప్రకటించాడు. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే అతడు కంటిన్యూ కానున్నాడు. రిటైర్మెంట్ తర్వాత అధిక సమయం దొరకడంతో యూట్యూబ్‌లో పాడ్‌కాస్ట్‌లు చేసుకుంటూనే భార్యా పిల్లలతోనూ ఎక్కువ సేపు గడుపుతున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఇన్నాళ్లూ బిజీబిజీగా ఉన్న అశ్విన్.. ఇప్పుడు రెస్ట్ తీసుకుంటున్నాడు. అయినా క్రికెట్ గురించి అవకాశం దొరికిన ప్రతిసారి ఆసక్తికర విశేషాలు పంచుకుంటూ ఆకట్టుకుంటున్నాడు. తాజాగా ఓ టూర్ గురించి అతడు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. భార్య ప్రీతి నారాయణన్ మాటలకు షాక్ అయ్యానని అన్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే..ప్రస్తుత క్రికెట్‌లో ఫ్యాబ్-4లో ఒకడిగా ప్రసిద్ధి గాంచాడు స్టీవ్ స్మిత్. ఏళ్లుగా నిలకడగా పరుగులు చేస్తూ విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, జో రూట్ లాంటి టాప్ బ్యాటర్ల సరసన అతడు చోటు



దక్కించుకున్నాడు. ముఖ్యంగా టెస్టుల్లో టన్నుల కొద్దీ పరుగులతో దిగ్గజ స్థాయిని అందుకున్నాడు. లాంగ్ ఫార్మాట్‌లో స్మిత్‌కు బౌలింగ్ చేయాలంటే తోపు బౌలర్లు కూడా జడుసుకుంటారు. అతడు వికెట్ ఇవ్వకపోగా.. ధనాధన్ పరుగులు చేస్తూ అపోజిషన్ టీమ్‌ను భయపెడుతుంటాడు. అలాంటి స్మిత్‌ను ఇటీవల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఔట్ చేసేందుకు అశ్విన్ ఓ పని చేశాడట. అతడి బ్యాటింగ్ వీడియోలు పదే పదే చూస్తూ ఉండిపోయాడట. అయితే ఇది చూసిన అశ్విన్ సతీమణి ప్రీతి నారాయణన్ సీరియస్ అయ్యిందట. అతడ్ని ప్రేమిస్తున్నావా? అని అడిగేసిందట.నేరుగా అడిగేసింది!స్మిత్‌తో ప్రేమలో పడ్డావా? పదే పదే అతడ్ని ఎందుకు చూస్తున్నావ్? అంటూ కోప్పడిందట. ఈ విషయాన్ని స్వయంగా అశ్విన్ రివీల్ చేశాడు. 'స్మిత్‌ను ఔట్ చేసేందుకు చాలా కష్టపడ్డా. అతడి బ్యాటింగ్ వీడియోలు విపరీతంగా చూశా. అతడి బ్యాటింగ్ టెక్నిక్ గమనించా. ఇంట్లో ఉన్నా అదే పనిగా దీని గురించే ఆలోచిస్తూ వీడియోలు చూస్తూ ఉండిపోయా. భార్యా పిల్లల్ని కూడా పట్టించుకోలేదు. దీంతో నా సతీమణి ప్రీతి 'స్మిత్ మీద ప్రేమ ఉందా?' అని అడిగింది' అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# ఒకే రోజు ముగ్గురు స్టార్ల సెంచరీలు మిస్

క్రికెట్‌లో టీ20లు, వన్డేల కంటే కూడా టెస్టుల్లో సెంచరీలు కొట్టడం చాలా కష్టం. సుదీర్ఘ ఫార్మాట్‌లో సెషన్ సెషన్‌కూ ఆట మారిపోతూ ఉంటుంది. పిచ్ ప్రవర్తించే తీరు, కండీషన్స్ చేంజ్ అవుతాయి. పేసర్లు, స్పిన్నర్లు విసిరే చాలెంజ్‌కు నిలబడాలి. క్రీజులో పాతుకుపోతే గానీ పరుగులు రావు. ఒక్కో పరుగు చేస్తూ మారథాన్ ఇన్నింగ్స్ ఆడాలి. కాస్త ఓపిక తగ్గినా వికెట్ పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే లాంగ్ ఫార్మాట్‌లో సెంచరీలను చాలా ప్రతిష్టాత్మకంగా భావిస్తారు. అయితే ముగ్గురు స్టార్ క్రికెటర్లు ఒకే రోజు ఈ మార్క్‌ను అందుకోలేక అభిమానుల్ని నిరాశపర్చారు. వాళ్లు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..అందుకోలేకపోయారు!టీమిండియా సీనియర్లు అజింక్యా రహానె, ఛతేశ్వర్ పుజారా మైల్‌స్టోన్స్ మిస్ అయ్యారు. భారత టెస్ట్ జట్టులో చోటు కోల్పోయిన ఈ వెటరన్ బ్యాటర్లు.. దేశవాళీ టోర్నీల్లో సత్తా చాటుతున్నారు. రంజీ ట్రోఫీలో వీళ్లిద్దరూ దుమ్మురేపుతున్నారు. అయితే ఇద్దరూ ఒకే రోజు సెంచరీ ముందు ఆగిపోయారు. అస్సాంతో జరిగిన మ్యాచ్‌లో పుజారా





(167 బంతుల్లో 99 పరుగులు) అదరగొట్టాడు. 10 బౌండరీలు బాదిన నయా వాల్.. ప్రత్యర్థి బౌలర్లను భయపెట్టాడు. తనదైన శైలిలో సాలిడ్ డిఫెన్స్ చేస్తూనే, వీలుచిక్కినప్పుడల్లా భారీ షాట్లు కొట్టాడు. అయితే సరిగ్గా సెంచరీకి ముందు ముక్తార్ హుస్సేన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. అటు రహానేది కూడా ఇదే పరిస్థితి. 1 పరుగు దూరంలో..మేఘాలయతో మ్యాచ్‌లో రహానె (177 బంతుల్లో 96) అదుర్స్ అనిపించాడు. 11 బౌండరీలు కొట్టిన వెటరన్ బ్యాటర్.. 1 సిక్స్ బాదాడు. కెప్టెన్సీతో నాక్‌తో టీమ్ భారీ స్కోరు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. ఇక సెంచరీ మార్క్ అందుకోవడం పక్కా అనే తరుణంలో 4 పరుగుల దూరంలో ఆగిపోయాడు. నఫీస్ సిద్ధిఖీ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఐపీఎల్ స్టార్, ఢిల్లీ కెప్టెన్ ఆయుష్ బదోని (77 బంతుల్లో 99) కూడా సెంచరీ మార్క్‌ను అందుకోలేకపోయాడు. విరాట్ కోహ్లీ లాంటి టాప్ స్టార్ ఫెయిలైన చోటు బదోని ఫోర్లు, సిక్సులతో విధ్వంసం సృష్టించాడు. 12 బౌండరీలు, 3 సిక్సులతో ఊచకోత కోశాడు. అయితే శతకానికి 1 పరుగు దూరంలో కర్ణ్ శర్మ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఇలా ముగ్గురు భారత స్టార్లు ఒకే రోజు సెంచరీలు మిస్ చేసుకొని అభిమానుల్ని నిరాశపర్చారు.

# చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆసీస్‌కు బిగ్ షాక్.. అసలైనోడు దూరం



ఐసీసీ టోర్నమెంట్స్ వస్తున్నాయంటే అందరి కళ్లు ఆస్ట్రేలియా జట్టు మీదే ఉంటాయి. ఎందుకంటే ఆ జట్టు మేజర్ ఐసీసీ టైటిల్స్ ఎగరేసుకుపోయింది. కనీసం ఫైనల్ లేదా సెమీస్ చేరుకోవడం కంగారూలకు ఆనవాయితీగా వస్తోంది. ఒక కప్పు మిస్ అయినా మరో ట్రోఫీ గెలుచుకోవడం వాళ్లకు అలవాటు. ఇప్పుడు కూడా మరో కప్పు మీద కన్నేశారు కంగారూలు. పాకిస్థాన్, యూఏఈ వేదికగా వన్డే ఫార్మాట్‌లో త్వరలో జరగనున్న చాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోవాలని కమిన్స్ సేన భావిస్తోంది. అందుకు తగ్గట్లే ప్రిపరేషన్స్ కూడా మొద లుపెట్టింది. కానీ ఆ జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..ఆల్‌రౌండర్ దూరం!ఆస్ట్రేలియా పేస్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ చాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్నాడు. వెన్ను నొప్పితో బాధపడుతున్న మార్ష్ ఇంకా కోలుకోలేదని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. మెగా టోర్నీకి అతడు దూరంగా ఉంటాడని పేర్కొంది. 'ఐసీసీ మెన్స్ చాంపియన్స్ ట్రోఫీకి మిచెల్ మార్ష్ దూరమయ్యాడు. వెన్ను నొప్పితో బాధపడుతున్న అతడు ఇంకా రికవర్ అవ్వలేదు. కొన్నాళ్లు రీహాబిలిటేషన్‌లో ఉన్నా ఇంకా కోలుకోలేదు. అందుకే నేషనల్ సెలెక్షన్ ప్యానెల్, ఆస్ట్రేలియా మెన్స్ మెడికల్ టీమ్ అతడ్ని మెగా టోర్నీకి దూరంగా ఉంచాలని నిర్ణయించాయి' అని క్రికెట్ ఆస్ట్రేలియా తాజా ప్రకటనలో స్పష్టం చేసింది. రీప్లేస్‌మెంట్ ఎవరు? మార్ష్ మరికొన్నాళ్లు రీహాబిలిటేషన్‌లో ఉంటాడని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ట్రీట్‌మెంట్ తర్వాత చెప్పుకొచ్చింది.

# మార్కెట్లకు ప్రీ బడ్జెట్ బూస్ట్.. వరుసగా నాలుగో రోజూ లాభాలే..



అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, శనివారం కేంద్ర మంత్రి ప్రవేశపెట్టనున్న బడ్జెట్ నేపథ్యంలో శుక్రవారం స్టాక్ మార్కెట్లు జోరు చూపించాయి. వరుసగా నాలుగో రోజూ లాభాలను ఆర్జించాయి. గత వారం భారీగా నష్టపోయిన బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు ఈ వారం బాగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ వంటి హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు కూడా మార్కెట్లకు కలిసి వచ్చాయి. దీంతో సెన్సెక్స్ 77, 500, నిఫ్టీ 23, 500కు పైన స్థిరపడ్డాయి గురువారం ముగింపు (76, 759)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 100 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్లు పెరగడంతో సెన్సెక్స్ మరింత పైకి ఎగబాకింది. ఒకదశలో దాదాపు 850 పాయింట్లు లాభపడి 77, 605 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 740 పాయింట్ల లాభంతో 77, 500 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 258 పాయింట్ల లాభంతో 23, 508 వద్ద రోజును ముగించింది. చాలా రోజుల తర్వాత 23,500కు పైన రోజును ముగించింది. సెన్సెక్స్‌లో కల్యాణ్ జ్యువెల్లర్స్, ఎన్‌బీసీసీ, ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా, సైయింట్ షేర్లు లాభాలను ఆర్జించాయి. జిందాల్ స్టీల్, బ్యాంక్ ఆఫ్ బరోడా, దివీస్ ల్యాబ్స్, టొరెంట్ ఫార్మ షేర్లు భారీగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 997 పాయింట్ల లాభంతో ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ 275 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.61గా ఉంది.

# సచిన్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు.. ప్రకటించిన బీసీసీఐ..



టీమిండియా దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ సచిన్ టెండూల్కర్‌కు బీసీసీఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. శనివారం బీసీసీఐ వార్షిక కార్యక్రమంలో సచిన్‌ను అవార్డుతో సత్కరించనున్నది. సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు సచిన్‌ను ఎంపిక చేసినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత క్రికెట్‌కు దిగ్గజ ఆటగాడు అందించిన సేవలు అమోఘమని పేర్కొన్నాయి. ఈ పురస్కారాన్ని స్వీకరించనున్న 31వ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కావడం విశేషం. గతంలో మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి, లెజెండరీ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజినీర్ సహా పలువురు ఈ అవార్డును అందుకున్నారు. 1994లో భారత జట్టు తొలి కెప్టెన్ కర్నల్ సీకే నాయుడు గౌరవార్థం ఈ అవార్డును బీసీసీఐ తీసుకువచ్చింది. సీకే నాయుడు 1916 నుంచి 1963 వరకు సుదీర్ఘంగా 47 సంవత్సరాల పాటు ఫస్ట్‌క్లాస్‌లో కొనసాగారు. ఇది ప్రపంచ రికార్డు కావడం విశేషం.సచిన్ గణాంకాలు..ఇంటర్నేషనల్ క్రికెట్ అత్యధిక పరుగులు చేసిన ఏకైక ఆటగాడు సచిన్. సెంచరీల్లోనూ సెంచరీ కొట్టిన ఏకైక ఆటగాడు. టెస్ట్ క్రికెట్‌తో పాటు, వన్డే ఫార్మాట్‌లోనూ సచిన్ అనేక రికార్డులు నెలకొల్పాడు. అతను వన్డేల్లో 44.83 సగటుతో 18,426 పరుగులు చేయగా.. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టెస్టుల్లో 53.78 సగటుతో 15,921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన కెరియర్‌లో కేవలం ఒకే ఒక టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు ఆటగాడు సచిన్ టెండూల్కర్. భారత్ తరఫున మొత్తం 664 మ్యాచ్‌లు ఆడాడు. 48.52 సగటుతో 34,357 పరుగులు చేశాడు. వీటిలో 100 సెంచరీలు, 164 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

క్రికెట్ ఐకాన్‌గా..సచిన్ కేవలం అద్భుతంగా పరుగులు సాధించడమే కాకుండా క్రికెట్‌కు ఐకాన్‌గా మారాడు. 1989లో 16 సంవత్సరాల వయసులో పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. రెండు దశాబ్దాల పాటు భారత జట్టుకు విశేష సేవలు అందించాడు. 2011లో వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సచిన్ సభ్యుడు కాగా.. కప్‌ని గెలువడంలోనూ తన వంతు పాత్ర పోషించాడు. సచిన్ తన బ్యాట్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ బౌలర్లు సైతం వణికించాడు. దివంగత షేన్ వార్న్ నుంచి ముత్తయ్య మురళీధరన్ వరకు అందరూ సచిన్‌ను ప్రశంసించారు. ఏ సమయంలోనైనా మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా సచిన్లో ఉందని చెప్పారు. అలాగే, పలువురు ప్రముఖ బౌలర్లు సైతం సచిన్‌కు బౌలింగ్ చేయడం కష్టమని పనిగా చెప్పారు. పోటీ జట్లు సచిన్‌ను అవుట్ చేసేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించేవి. అవార్డుకు ఎంపికైన సచిన్ టెండూల్కర్‌కు పలువురు క్రికెటర్లతో పాటు అభిమానులు సైతం సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఫైనల్‌లో యువ భారత్.. ఫిబ్రవరి 2న దక్షిణాఫ్రికాతో టీమిండియా ఫైట్..!



కౌలాలంపూర్ వేదికగా జరిగిన అండర్-19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో యువ భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో టీమిండియా ఓడించింది. 114 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే.. ఘన విజయం సాధించింది. ఫిబ్రవరి 2న ఆదివారం దక్షిణాఫ్రికాతో టీమిండియా తలపడనున్నది.మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఇంగ్లిష్ జట్టును తక్కువ స్కోర్‌కే పరిమితం చేశారు. ఆ తర్వాత బరిలోకి దిగిన టీమిండియా వికెట్ నష్టపోయి 15 ఓవర్లలోనే 117 పరుగులు చేసి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. లక్ష్య చేధనలో కమలిని-త్రిష జోడీ టీమిండియాకు మంచి శుభారంభం అందించింది. ఇద్దరు తొలి వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలల్పారు. ఫోబ్ బ్రెట్ బౌలింగ్ త్రిష అవుట్ అయ్యింది. 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. త్రిష తొలి సూపర్ సిక్స్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌వుమెన్‌గా నిలిచింది. ఆ తర్వాత కమలిని, సానిక చల్కే జోడీ టీమిండియా విజయాన్ని ఖరారు చేశారు. భారత్ ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. కమలిని 50 బంతుల్లో 56 పరుగులతో రాణించింది. సానికా 12 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచింది.

ఇంగ్లాండ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. డేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ తప్ప ఇతర బ్యాటర్స్ రాణించలేకపోయారు. పెర్రిన్ 40 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 45 పరుగులు చేయగా, నార్గ్రోవ్ 25 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు చేసింది. పారుణిక సిసోడియా, వైష్ణవి శర్మ బంతితో ఆకట్టుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నేను, మహేశ్ బ్లాక్‌లో క్వశ్చన్ పేపర్స్ కొనేవాళ్ళం

## : పంజా దర్శకుడు



తమిళ దర్శకుడు, పంజా ఫేమ్ విష్ణు వర్ధన్ గురించి పత్యేక పరిచయం లేదు. బిల్లా, ఆరంభం, సర్వం, షేర్‌షా సినిమాలతో తనకంటూ స్టార్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. తెలుగు పవన్ కళ్యాణ్‌తో పంజా అనే సినిమా తెరకెక్కించి పవన్ అభిమానులకు మర్చిపోలేని జ్ఞాపకాన్ని ఇచ్చాడు. అయితే చాలా రోజుల తర్వాత విష్ణు దర్శకత్వంలో వస్తున్న చిత్రం ప్రేమిస్తావా. తమిళ దర్శకుడు శంకర్ కూతురు అదితి, ఆకాశ్ మురళి ప్రధాన పాత్రల్లో వస్తుండగా.. శరత్ కుమార్, ఖుష్బు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గోన్న దర్శకుడు విష్ణు వర్ధన్ సూపర్ స్టార్ మహేశ్ బాబుగురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.విష్ణు మాట్లాడుతూ.. మద్రాస్‌లో నేను మహేశ్ బాబు క్లాస్‌మేట్స్ మాత్రమే కాదు. బెంచ్‌మేట్స్ కూడా. ఒక్కసారి నాకు క్వశ్చన్ పేపర్స్ బ్లాక్‌లో దొరుకుతున్నాయని తెలిస్తే.. ఆ విషయం మహేశ్‌కి వెళ్లి చెప్పాను. ఎక్కడ పదా అంటూ మహేశ్ నాతో వచ్చాడు. అయితే క్వశ్చన్ పేపర్స్ కొన్న తరువాత చూస్తే.. అవి డూప్లికేట్ అని తెలిసింది అంటూ విష్ణు వర్ధన్ చెప్పుకోచ్చాడు. మహేశ్‌తో మూవీ ఎప్పుడు అని అడుగగా.. మేం మిత్రులుగానే ఉన్నాం కానీ ఎప్పుడు సినిమాల గురించి ఆలోచించలేదు. ఫ్యూచర్‌లో కుదిరితే తప్పకుండా చేస్తాం అంటూ విష్ణు చెప్పుకోచ్చాడు.

# 'తమిళ్ అమ్మాయి' కీర్తి సురేశ్.. సంగీత్ ఫొటోలు చూశారా..?



'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళం, హిందీలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. పెళ్లి అనంతరం వేడుకకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటోంది.తాజాగా తన ప్రీ వెడ్డింగ్‌కు సంబంధించిన అద్భుతమైన ఫొటోలను కీర్తి షేర్ చేసింది. 'తమిళ్ అమ్మాయి' అంటూ సంగీత్, మెహందీ ఫొటోలను పంచుకుంది. ఈ వేడుకల్లో కీర్తి ఎంతో జాయ్‌ఫుల్‌గా కనిపించింది. తన భర్త ఆంటోనీతో ఆటోలో వచ్చిన ఈ బ్యూటీ డ్యాన్స్ చేసి ఆకట్టుకుంది. సంగీత్ సందర్భంగా ఆకర్షణీయంగా కనిపించింది.

# గౌతమ్‌ను హింసించాక టైటిల్ పెట్టాం.. విజయ్ దేవరకొండ




లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12 జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు.మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్‌సంగీతం అందిస్తున్నాడు.ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో సమాచారం.

# పెళ్లి కూతురైన మన్మథుడు హీరోయిన్ అన్షు.. స్పెషల్ లుక్‌తో సూపర్ హైప్

అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా సూపర్ ఫేం సంపాదించింది అన్షు. ఈ భామ లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటిస్తుందని తెలిసిందే. టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, అన్షు మరో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

తాజాగా అన్షుకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ లుక్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. ఇందులో అన్షును స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న పెళ్లికూతురు గెటప్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది.




మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న మజాకా ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో సరికొత్తగా కనిపిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాడు.ఇటీవలే విడుదల చేసిన బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఇక హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటూ రీతూ వర్మ డైలాగ్స్‌తో సినిమా ఇచ్చేసింది.

# 'తండేల్' కోసం రాబోతున్న పుష్పరాజ్.!



పుష్ప 2 సినిమాతో ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చాలా రోజుల తర్వాత ఒక సినిమా వేడుకలో పాల్గోనబోతున్నట్లు తెలుస్తుంది. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఆ తర్వాత బెయిల్ మీద బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన అనంతరం మీడియా ముందుకు రావడం చాలా తగ్గించాడు అల్లు అర్జున్. తాజాగా ఆయన తన తండ్రి నిర్మాణంలో వస్తున్న సినిమా ఈవెంట్‌కి గెస్ట్‌గా హాజరుకాబోతున్నాడు.నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం.తాజాగా తండేల్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అల్లు అర్జున్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ ఒక మూవీ వేడుకకు వస్తుండటంతో ప్రేక్షకులతో పాటు ఆయన ఎదురుచూస్తున్నారు.

# నాకు పద్మభూషణ్ రావడం ఆలస్యం అయ్యింది అన్నారు

## : బాలకృష్ణ

తెలుగు నటుడు నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కిన విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. సినీ రంగంలో ఆయన చేసిన కృషికి గాను బాలయ్యను కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుతో సత్కరించింది. ఇక బాలయ్యకు పద్మా రావడంతో సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు విషెస్ తెలుపుతున్నారు. అయితే పద్మా అవార్డుని ప్రకటించడంపై బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ట్రస్ట్




యాజమాన్యం బాలకృష్ణని సత్కరించింది.ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. నాకు పద్మభూషణ్ రావడం అంటే అది నా చలన చిత్ర పరిశ్రమకు రావడమే. నా హిందూపూర్ ప్రజలకు రావడమే, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కు రావడమే అంటూ బాలకృష్ణ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత నాలుగు సినిమాలు హిట్ అవ్వడం.. అన్‌స్టాపబుల్ షోతో రీ ఎంట్రీ ఇవ్వడం.. ఇప్పుడు పద్మా అవార్డు కూడా రావడంతో బాలయ్య మరో మెట్టు ఎక్కేశాడు అంటూ కామెంట్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొందరు అయితే బాలకృష్ణకి పద్మభూషణ్ రావడం ఆలస్యం అయ్యింది అన్నారు. వాళ్లకి ఒకటే చెప్పాను. నేను ఎప్పుడు వాటి గురించి పట్టించుకోలేదు. నా పనే నాకు దైవం అంటూ బాలయ్య చెప్పుకోచ్చాడు.

# విజయ్ దేవరకొండ కొత్త సినిమా టైటిల్ ఇదేనా.?



రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.అయితే ఈ మూవీ టైటిల్‌కి సంబంధించి నిర్మాత నాగవంశీ నేడు ఒక పోస్ట్ పెట్టాడు. మీ అందరి (విజయ్ అభిమానుల) నిందల తర్వాత.. నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. అయితే నాగవంశీ ప్రకటించడమే ఆలస్యం ఈ సినిమా టైటిల్ ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక పేరు హల్చల్ చేస్తోంది. ఈ సినిమాకు సామ్రాజ్యం అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. తన సామ్రాజ్యం కోసం విజయ్ ఏం చేశాడు.. ? అనే స్టోరీతో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ టైటిల్ చాలా కొత్తగా ఉందని ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. మరోవైపు ఈ చిత్రంలో పోలీస్‌తో వస్తున్నాయి.

# సుష్మాస్వరాజ్ కూతురును కలిసిన నాగచైతన్య తండేల్ టీం.. కారణమేంటో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్ చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా బన్నీవాసు అండ్ తండేల్ టీం దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్‌ను కలిసింది.



ఇంతకీ వీరంతా ఎందుకు కలిశారో తెలుసా..?2017-2018 కాలంలో పాకిస్థానీ జైళ్లలో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెనక్కి తీసుకురావడంలో మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కీలక పాత్ర పోషించారని తెలిసిందే. సుష్మా స్వరాజ్ చిరస్మరణీయ సేవలను గుర్తు చేసుకుంటూ తండేల్ టైటిల్ కార్డ్స్‌లో ఆమె పేరును షేర్ చేసేందుకు అనుమతిచ్చిన బన్సూరి స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది.ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఉన్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861